# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

శుక్రవారం - 18 - సెప్టెంబర్ - 2026 : పేజీలు 12



## స్వచ్ఛతే మన బాధ్యత - పరిశుభ్రతే మన గుర్తింపు




**ఎంపిఅంబికా లక్ష్మీనారాయణ**

**అనంతపురం సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** అనంతపురం పట్టణంలోని క్లాక్ టవర్ వద్ద గురువారం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత సేవా ర్యాలీలో స్థానిక శాసనసభ్యులు దగ్గుపాట ప్రసాద్‌తో కలిసి

మిగతా 2లో




## సమస్య మీది...పరిష్కారం నాది



**పుట్టపర్తి, సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు నాయకులు ప్రజల వద్దకే వెళ్లాలనే ఉద్దేశంతో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. "సమస్య మీది.. పరిష్కారం నాది" కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం ఆరు గంటల నుంచే పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో పర్యటించి ప్రజలను నేరుగా కలుసుకున్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా కర్ణాటక నాగేపల్లి, సాయినగర్, పెద్దకమ్మవారిపల్లి ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి మాట్లాడుతూ ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం, తెలుగు దేశం పార్టీ నాయకులు

మిగతా 2లో

- ✦ ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి
- ✦ పేదలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటాం.. పరిష్కారానికి కృషి చేస్తాం




## కార్యకర్త స్థాయి నుంచి మా వరకు పార్టీలో అంతా సమానమే



- అంతా కలిసి మంత్రి నారాలోకేష్ పర్యటనను విజయవంతం చేద్దాం
- ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పిలుపు
- చెన్నేకొత్తపల్లిలో టిడిపి కార్యకర్తల సమావేశం

**చెన్నేకొత్తపల్లి సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** కింది స్థాయి కార్యకర్త నుండి మా వరకు పార్టీలో అంతా సమానమే అని రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలుముందు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారిన ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటనకు సంబంధించి పార్టీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్ల గురించి చర్చించారు. మంత్రి నారా లోకేష్ ఈనెల 22వ తేదీన రాప్తాడుకు రానున్నారని.. టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్, అలాగే మాజీ మంత్రి పరిటాల రవీంద్ర విగ్రహాలను మంత్రి లోకేష్ ఆవిష్కరించనున్నారని ఎమ్మెల్యే సునీతచెప్పారు. విగ్రహాల ఆవిష్కరణ

మిగతా 2లో



## మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం కావాలి

- మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి
- పాఠశాలలు, కళాశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం, కలెక్టరేట్ సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** డ్రగ్స్ మరియు గంజాయి సమస్యను అరికట్టడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం కావాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మాదకద్రవ్యాలు మరియు గంజాయినియంత్రణ చర్యలు, (నార్కో కోఆర్డినేషన్ సెంటర్, ) జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఎస్పీ జగదీష్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. విద్యాసంస్థల్లో వారానికొకసారి అవగాహన కార్యక్రమాలు డిఈఓ, ఆర్ఐఓ, ఆర్జెడిలు పాఠశాలలు మరియు కళాశాలల్లో డ్రగ్స్, గంజాయి దుష్ప్రభావాలపై ప్రతి వారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో మాదకద్రవ్యాల వినియోగం లేదా విక్రయాలపై అనుమానాస్పద సమాచారం సమాచారం లభిస్తే వెంటనే పోలీసు శాఖకు తెలియజేయాలన్నారు. ఈగల్ క్లబ్స్ సమాచారాన్ని పోలీసులతో పంచుకోవాలని, ప్రైవేట్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఈగల్ క్లబ్స్ ద్వారా సేకరించిన సమాచారాన్ని తక్షణమే పోలీసు శాఖకు అందించాలన్నారు. గుట్కా, గంజాయి విక్రయాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని, పాఠశాలల సమీపంలో గుట్కా, గంజాయి ఇతర నిషేధిత ఉత్పత్తుల విక్రయాలపై

మిగతా 2లో

## ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

- ➲ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సవితమ్మ
- ➲ దేశ ప్రగతికి మోదీ నాయకత్వం కీలకమని ప్రశంస

**పెనుకొండ సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని పెనుకొండలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెనుకొండ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి సవితమ్మ కేక్‌కట్‌చేసి ప్రధాని మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో

మిగతా 2లో



## మోదీ జన్మదినం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం

– ప్రధాని నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ మండల అధ్యక్షుడు నరసింహామూర్తి



**లేపాక్షి, సెప్టెంబర్ 17(మనం న్యూస్):** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని లేపాక్షి మండల బీజేపీ అధ్యక్షుడు ఎం. నరసింహామూర్తి తన స్వగ్రామంలోని స్వగృహం వద్ద తులసి మొక్క సమీపంలో 'ఆశీర్వాదం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రధాని నరేంద్ర మోదీ దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న కృషిని గుర్తుచేసుకుంటూ ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. దేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా నరసింహామూర్తి మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా పయనిస్తోందని పేర్కొన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా నిర్వహించిన ఆశీర్వాదం కార్యక్రమం ద్వారా శుభాకాంక్షలు తెలియజేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమం తన స్వగ్రామంలోని స్వగృహం వద్ద భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు తెలిపారు.

## పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన 19 మందిపై కేసు నమోదు

**బత్తలపల్లి,సెప్టెంబర్ 17 మనంన్యూస్:** వినాయక నిమజ్జనంలో డీజే సౌండ్‌తో ప్రజలకు ఇబ్బంది కలిగించి, పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన 19 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సోమశేఖర్ తెలిపారు. బుధవారం సాయంకాలం బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలి వద్ద కొంతమంది వ్యక్తులు అధిక శబ్దంతో ఐజీ సౌండ్ పెట్టుకొని, డాన్సులు చేస్తూ, గట్టిగా అరుస్తూ, వచ్చిపోయే వాహనదారులు మరియు ప్రజలకు ఇబ్బంది కలిగిస్తూ ప్రజా శాంతికి భంగం కలిగించినట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. అక్కడ విధుల్లో ఉన్న పోలీసులు వారిని ఆపి, డీజే సౌండ్ తగ్గించి, నిమజ్జనం ఊరేగింపును త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అయితే, సంబంధిత వ్యక్తులు పోలీసుల సూచనలను పట్టించుకోకుండా, పోలీసు సిబ్బందితో వాగ్వాదానికి దిగి, ముందుకు పంపిన డీజే వాహనాన్ని తిరిగి వెనక్కి పిలిపించి సౌండ్ పెట్టాలని డ్రైవర్‌ను ఒత్తిడి చేస్తూ పోలీసుల విధులకు ఆటంకం కలిగించినట్లు గుర్తించారు.ఈ ఘటనకు సంబంధించి మొత్తం 19 మందిని గుర్తించి, వారిపై చట్టప్రకారంచర్యలు తీసుకుంటున్నారు.వినాయక నిమజ్జనం ఇతర పండుగ కార్యక్రమాలను ప్రశాంతంగా, పోలీసుల సూచనలు నిబంధనలు పాటిస్తూ నిర్వహించాలని, అధిక శబ్దంతో డీజేలు పెట్టడం, ప్రజలకు ఇబ్బంది కలిగించడం లేదా విధుల్లో ఉన్న పోలీసులకు ఆటంకం కలిగించడం వంటి చర్యలకు పాల్పడవద్దని బత్తలపల్లి పోలీసులు సూచించారు.

## భూ వివాదం ఇంట్లోకి ప్రవేశించి దాడి

### కేసు నమోదు చేసిన బత్తలపల్లి పోలీసులు

**బత్తలపల్లి, సెప్టెంబర్ 17 మనంన్యూస్**: మండలం తంబాపురంలో భూ వివాదం కారణంగా ఇంట్లో విచారపడి కుటుంబం పై దాడి చేసిన సంఘటన చోటుచేసుకుంది బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్ కథనం మేరకు.. ఎస్. శివమ్మ కుటుంబానికి సంగాల గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 35లో ఉన్న 02.12 ఎకరాల భూమి విషయంలో ఆమె బంధువుల మధ్య గత కొంత కాలంగా వివాదం కొనసాగుతోంది. మనస్పర్థల కారణంగా ఫిర్యాదుదారురాలి ఇంట్లోకి ప్రవేశించి, రాళ్లు విసిరి, ఆమెతో పాటు ఆమె అక్క పుష్పావతిపై దాడి చేసి గాయపరిచినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఘటనలో గాయపడిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై చట్ట ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. భూ వివాదాలను చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా సంబంధిత రెవెన్యూ, న్యాయ మార్గాల్లో పరిష్కరించుకోవాలని పోలీసులు సూచించారు. ఈమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

# మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం కావాలి

సమాచారం సేకరించి సంబంధిత శాఖలకు పంపాలన్నారు. యువత దేశ భవిష్యత్తుకు వెన్నెముక లాంటి వారిని మాదక ద్రావ్యాల వినియోగంతో యువత ఆరోగ్యం, కుటుంబం, సమాజం మరియు దేశ అభివృద్ధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. ప్రతి యువకుడు మాదక ద్రావ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకొని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.జిల్లాలోని అన్ని విద్యాసంస్థల్లో ప్రతి నెలా విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని మాదకద్రవ్యాల దుర్వినియోగం, దుష్పరిణామాలు నివారణపై ఒక కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని నిర్ణయించారు. ప్రతి నెల నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు, కార్యక్రమ వివరాలు మరియు కంటెంట్‌ను ఎన్ సి ఓ ఆర్ డికు సంబంధించిన ప్రత్యేక పోర్టల్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని అన్ని విద్యాసంస్థలకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.జిల్లాలోని ప్రతి ఈగల్ క్లబ్ కు ఒక మహిళా పోలీసు అధికారిని అనుసంధానం చేసి, ఆయా ఈగల్ క్లబ్‌లలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సంబంధిత సిబ్బందితో ప్రతి నెలా ఒకసారి పాఠశాలలో నిర్వహించిన మాదకద్రవ్య వ్యతిరేక కార్యక్రమాలు, విద్యార్థులకు సంబంధించిన సమస్యలు మరియు ఇతర సంబంధిత అంశాలపై చర్చించాలని నిర్ణయించారు. ప్రతి నెల జరిగే ఎన్‌సిఓఆర్‌డి సమావేశంలో దీనికి సంబంధించిన యాక్షన్ టేకెన్ రిపోర్ట్ ( ఏటిఆర్) ను సమర్పించే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని డీ–అడిక్షన్ సెంటర్‌కు అవసరమైన మెడికల్ ఆఫీసర్ మరియు మిగిలిన సిబ్బంది నియామక ప్రక్రియను ప్రారంభించేందుకు, నోటిఫికేషన్‌ను రెండు రోజుల్లోగా విడుదల చేసి తదుపరి నియామక ప్రక్రియను చేపట్టాలని సంబంధిత డి ఎం హెచ్ ఓ కు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.జిల్లాలోని ప్రతి మండలంలో తహసీల్దార్ మరియు ఎంపీడీఓ లు తమ పరిధిలోని వీఆర్వో లు, వీఆర్ఏ లు మరియు పంచాయతీ కార్యదర్శులతో పోలీస్ మరియు ఈగల్ బృందాల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఆయా గ్రామాల పరిధిలో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన ఏదైనా సమాచారం, అనుమానాస్పద కార్యకలాపాలు లేదా సంబంధిత సమాచారం తెలిసిన వెంటనే పోలీస్ మరియు ఈగల్ బృందాలకు తెలియజేసే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా పంచాయతీ అధికారి మరియు జిల్లా రెవెన్యూ అధికారిలకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.జిల్లాలోని పాఠశాలల పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పదకార్యకలాపాలు ఉన్న పాఠశాలలు, విద్యార్థుల్లో మాదకద్రవ్యాల వినియోగానికి సంబంధించిన అనుమానాలు ఉన్న విద్యాసంస్థలు లేదా నార్కోటిక్స్‌కు సంబంధించిన సమస్యలు ఉన్నట్లు సమాచారం ఉన్న పాఠశాలలను ప్రతి మండలానికి కనీసం ఒకటి చొప్పున గుర్తించి, సంబంధిత సమాచారాన్ని జిల్లా ఎస్పీ గారికి అందించాలని నిర్ణయించారు. ఈ వివరాలను తదుపరి ఎన్ సి ఓ ఆర్ డి సమావేశంలో యాక్షన్ టేకెన్ రిపోర్ట్ ( ఏటిఆర్ )లో తప్పనిసరిగా సమర్పించే విధంగా సంబంధిత జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. డ్రగ్స్ వద్దు బ్రో' పుస్తక ఆవిష్కరణ:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన 'డ్రగ్స్ వద్దు బ్రో' పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, జిల్లా ఎస్పీ పి. జగదీశ్, సమక్షంలో ఆవిష్కరించడం జరిగింది.ఈపుస్తకం ద్వారావిద్యార్థులు, యువత ప్రజల్లో మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన పెంపొందించేలా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం మరియు సరఫరాను అరికట్టడంతో పాటు, విద్యార్థులు మరియు యువతను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచేందుకు పోలీస్, ఈగల్, రెవెన్యూ, విద్య, వైద్య, ఎక్సైజ్, ఇంటెలిజెన్స్ మరియు ఇతర సంబంధిత శాఖలు ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగభూషణం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు, డి సి ఆర్ బి ఇన్‌స్పెక్టర్ వలీ బాషా, ఇంటెలిజెన్స్ బ్యూరో డీఎస్పీ ఈగల్ సెల్ అనంతపురం సబ్–ఇన్‌స్పెక్టర్ హనుమంతు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్య మీది.. పరిష్కారం నాది

ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, పేదలు, సామాన్య ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలిచి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమ స్యలను స్వయంగా పరిశీలించి, వాటి పరిష్కా రానికి సంబంధిత అధికారులతో మాట్లాడారు. కొన్ని సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.వివిధ కారణాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలువురిని ఆయన పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికి ధైర్యం చెప్పడంతో పాటు అవసరమైన సహాయం అందిస్తామని భరోసా కల్పించారు. ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడమే తమ లక్ష్యమని పల్లె రఘునాథ్‌రెడ్డి తెలిపారు.పేదలు, బలహీన వర్గాలకు అండగా నిలిచేలా ప్రభుత్వం సంక్షేమకార్యక్రమాలను అమలుచేస్తోందని, పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామనితెలిపారు.ఈకార్యక్రమంలోతెలు గుదేశం పార్టీ నాయకులు సామకోటి ఆదినారా యణ, బోయ రామాంజనేయులు, రామారావు లక్ష్మీపతి, రత్నప్పచౌదరి, గంగాధర్ నాయుడు, పీసీ గంగన్న,



బెస్త చలపతి, ఓబులేసు, శ్రీరాములు, కృష్ణప్రసాద్, సురేష్‌చౌదరి,శుభచంద్ర, ఉమాపతి, వెంకటరాముడు,రాజా,చెన్నకృష్ణమ్మ,రమణమ్మ, పద్మావతి, చెన్నకేశవులు తదితరులతో పాటు కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## స్వచ్ఛతే మన బాధ్యత - పరిశుభ్రతే మన గుర్తింపు

అనంతపురం పార్లమెంటు సభ్యుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.క్లాక్ టవర్ వద్ద స్వచ్ఛత సేవపై మానవహారం నిర్వహించి, అనంతరం క్లాక్ టవర్ నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది.ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్వచ్ఛత సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని,ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, పరిశుభ్రత ప్రాముఖ్యతను తమ పిల్లలకు కూడా నేర్పించాలని,మన ఇల్లు, మన వీధి, మన గ్రామం, మన నగరం పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణమవుతుందని తెలియజేశాడు.పరిశుభ్రతను ఒక అలవాటుగా మార్చుకుందాం.. మన అనంతపురానికి, మన రాష్ట్రానికి, మన దేశానికి మంచి పేరు తీసుకువద్దాం అని నినాదించాడు.ఈ కార్యక్రమంలో అనంతపురం మున్సిపల్ కమిషనర్, స్థానిక కార్పొరేషన్ డైరెక్టర్లు, చైర్మన్లు, పాఠశాల విద్యార్థులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. పేదలు, మహిళలు, రైతులు, యువత, బీసీల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. దేశ ప్రగతి, ప్రజల సంక్షేమం కోసం ప్రధాని మోదీ మరింత కాలం సేవలందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, సగర కార్పొరేషన్ డైరెక్టర్ రంగేపల్లి వెంకటరమణ, పట్టణ కన్వీనర్ శ్రీరాములు, ఎస్సీ మోర్చా అనంతపురం ఇన్చార్జి యనమల రామకృష్ణ, మాధవ నాయుడు, నంజుండ,అంగడి రామాంజనేయులు, ముత్యాలమ్మ చంద్రకాంతమ్మ,తదితరులు పాల్గొని ప్రధాని మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కార్యకర్త స్థాయి నుంచి మా వరకు పార్టీలో అంతా సమానమే

అనంతరం బహిరంగ సభ, కార్యకర్తల సమావేశం జరగనుందన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఈ కార్యక్రమం మనకు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉంటుందన్నారు. కార్యకర్తల సమావేశానికి మునుపు చెన్నేకొత్తపల్లిలో నూతనంగా నిర్మించిన కస్తూరిబా పాఠశాల అదనపు భవనాలను పరిశీలించిన ఎమ్మెల్యే పరిటాల సునీత ఈ నెల 22వ తేదీన నారా లోకేష్ ఈ భవనాలను ప్రారంభిస్తారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీలో కిందిస్థాయి కార్యకర్త నుండి మా వరకు అందరూ ఒకటే.. అందరం సమానమేనని పార్టీ కార్యక్రమం అనేది ప్రతి ఒక్కరి సొంత కార్యక్రమం అన్నారు. నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు ప్రత్యేక చొరవ తీసుకొని, గ్రామాలలోని ప్రతి ఒక్క కిందిస్థాయి కార్యకర్తలను, అభిమానులను ఈ విగ్రహాల ఆవిష్కరణ మహోత్సవంలో భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు.

# అంగరంగ వైభవంగా వినాయకుడి నిమజ్జనం



**పెనుకొండ సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** తెలుగు ప్రజలకు ముఖ్యమైన పండుగలలో వినాయక చవితి ఒకటి. వినాయక చవితిని వాడవాడలా గ్రామాల్లోని మండపాలలో ఏర్పాటు చేసి వినాయక ప్రతిమలను వివిధ ఆకృతులతో బొజ్జ గణపయ్యలను నెలకొల్పారు. సోమవారం పర్వదినం రోజు నుండి తాత్కాలికంగా నిర్మించిన మండపాలలో వేద పండితుల చేత విశేష పూజలు చేయించిస్థానికంగా ఉన్న ప్రజలు భక్తులు భజనలు చేశారు. ఈ నేపథ్యంలోనే పెనుకొండ మండల పరిధిలోని చంద్రగిరి గ్రామంలో వినాయకుడిని ప్రత్యేక మండపంలో ఉంచి పూజలు నిర్వహించి వినాయక చవితిని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న పెద్ద మహిళలు యువకులు తేడా లేకుండా నృత్యాలు చేశారు. నెలకొల్పిన వినాయకుని ప్రతిమలను నిమజ్జనానికి బుధవారం సాయంత్రం బొజ్జ గణపయ్యను ప్రత్యేకంగా అలంకరించి ట్రాక్టర్ పై ఉంచి డ్రమ్స్, వాయిద్యాల నడుమ గ్రామాల్లోని వీధుల గుండా ఊరేగిస్తూ గణపతి బప్పా మోరియా.. జై బోలో గణపతి... పార్వతి తనయ గణేశా.. అంటూ యువకులు పిల్లలు జోరుగా ఉషారుగా కేరింతలు కొడుతూ.. రంగులు చల్లుకుంటూ డప్పు వాయిద్యాలతో డాన్సులు చేస్తూ గణపతి విగ్రహాలను నిమజ్జనానికి తరలి వెళ్లారు. నిమజ్జన తదనంతరం ముగింపు వేడుకల్లో వినాయకుని చేతిలో ఉంచిన లడ్డును వేలంపాట నిర్వహించారు. శ్రీరామ గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో లడ్డు వేలంపాటలో అత్యధికంగా 118000 రూపాయలకి చెన్నేపల్లి రవీంద్రారెడ్డి దక్కించుకున్నాడు. అదేవిదంగా లక్ష్మీ హారము 70000 రూపాయలకి మాజీ సింగిల్ విండోఅధ్యక్షులుజిలక్ష్మీనారాయణ రెడ్డి దక్కించుకోగా,చిన్నలడ్డును అఖిల్ కుమార్ 33000 రూపాయలకు, పూలహారాన్ని చెన్నెపల్లి లోకనాథ్ రెడ్డి 5200రూపాయలకు దక్కించుకున్నట్లు తెలిపారు. లడ్డును వేలంపాటలో దక్కించుకున్న సభ్యులకు వినాయక ఉత్సవ శ్రీరామ గణేష్ సేవాసమితి సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం భక్తాదులకు పులిహోర ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇస్లాపురం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు లక్ష్మీనారాయణ రెడ్డి ,వీరనారాయన రెడ్డి, దామోదర్ రెడ్డి,రవీంద్రారెడ్డి, నరేష్, దిలీప్ రెడ్డి, మారుతి, విశ్వనాథ్,నాగరాజు,గ్రామ ప్రజలు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

- లడ్డు వేలం పాటలో 118000 రూపాయలకు దక్కించుకున్న రవీంద్రారెడ్డి
- లక్ష్మీహారాన్ని వేలం పాటలో 70000 రూపాయలకు దక్కించుకున్న లక్ష్మీనారాయణ రెడ్డి



# కలగళ్ల బీసీ కాలనీలోని లక్ష్మీ గణపతి లడ్డూ కురుభ గోపాల్ కైవసం



**కూడేరు సెప్టెంబర్ 17 మనంన్యూస్:** మండల పరిధిలోని కలగళ్ల గ్రామంలో వినాయక నిమజ్జన కార్యక్రమం కన్నుల విందుగా జరిగింది.మరి ముఖ్యంగా స్థానిక బీసీ కాలనీ లోని బృందావన కాలనీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లో 3రోజుల పాటు కాలనీ వాసులంతా ఐకమత్యం తో భక్తి శ్రద్ధలతో గణనాథుని పూజించారు.3రోజు నిమజ్జన కార్యక్రమంలో భాగంగా గణపతి బప్పా మోరియా నినాదాలతో కలగళ్ల గ్రామం మారుమోగిపోయింది. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల ముగింపు వేళ, స్థానిక బీసీ కాలనీలోని లక్ష్మీగణపతి మండపంలో నిర్వహించిన లడ్డూ వేలం పాట అత్యంత రసవత్తరంగా సాగింది. కాలనీ భక్తుల మధ్య తీవ్ర ఉత్కంఠ రేపిన ఈ హోరాహోరీ వేలంలో, చివరి నిమిషం వరకు పట్టుదలతో పోరాడి కురుభ గోపాల్ లక్ష్మీగణపతి లడ్డూను రూ. 27,100 (ఇరవై ఏడు వేల వంద రూపాయల) భారీ మొత్తానికి దక్కించుకున్నారు. భక్తుల సమక్షంలో హోరాహోరీ పోటీ!నవరాత్రుల పొడుగునా విశేష పూజలందుకున్న ఈ లక్ష్మీ గణపతి లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకుంటే కుటుంబానికి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయనే నమ్మకంతో వేలం పాట ప్రారంభం కాగానే కాలనీ భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఒకరిని మించి మరొకరు పట్టుదలతో పాటను పెంచుకుంటూ పోవడంతో వాతావరణం అంతా వేడెక్కింది కాలనీ భక్తుల సమక్షంలో నగదు చెల్లింపు!పోటీ తీవ్రంగా మారుతున్నా ఎక్కడా వెనకడుగు వేయకుండా, గట్టి పట్టుదలతో నిలిచిన కురుభ గోపాల్ చివరికి రూ. 27,100 పలికి లడ్డూను కైవసం చేసుకున్నారు. అనంతరం, కాలనీలోని భక్తులందరి సమక్షంలోనే లడ్డూ వేలం పాటనగదును ఉత్సవకమిటీసభ్యులకు అక్కడికక్కడే అందజేశారు. నగదు స్వీకరించిన కమిటీ సభ్యులు కురుభ గోపాల్‌ను శాలువాతో సత్కరించి, భక్తజన హర్షాతిరేకాల మధ్య స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని బహూకరించారు.ఆనంద డోలికల్లో విజేత:లడ్డూను గెలుచుకున్నఅనంతరంకురుభ గోపాల్ మాటాడుతూ కాలనీ భక్తులందరి సమక్షంలో స్వామివారి కృపతో ఈ లక్ష్మీ గణపతి లడ్డూ ప్రసాదం తనకు దక్కడంపూర్వజన్మ సుకృతమని, ఈ ప్రసాదం తమ కుటుంబానికి సుఖసంతోషాలు ప్రసాదిస్తుం దని ఎంతోభక్తిభావంతో ఆనందంవ్యక్తంచేశారు. కలగళ్ల గ్రామం బీసీ కాలనీలో జరిగిన ఈ లడ్డూ వేలం పాటస్థానికంగాపెద్ద చర్చనీయాంశంగా నిలిచింది.

- హోరా హోరీగా సాగిన లడ్డు వేలం పాట
- కలగళ్ల గ్రామంలోనే రికార్డు ధర పలికిన లక్ష్మీ గణపతి లడ్డు వేలం ధర 27100 రూపాయలు
- భక్తులందరి సమక్షంలోనే కమిటీ వారికి నగదును అందచేసిన కురుబ గోపాల్



# 29న పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు

– మండలంలోని 99 ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటుకు చర్యలు

**ధర్మవరం సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు ఈనెల 11న మేరకు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ)లను ఏర్పాటు చేయనున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్, తెలిపారు.ఈ మేరకు మండలంలోని 99 ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీల ఏర్పాటు ప్రక్రియ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం తల్లిదండ్రులకుఎన్నికల ప్రక్రియ, షెడ్యూల్‌పైముం దస్తుగా సమాచారం అందించాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సూచిం చారు. ఎన్నికల షెడ్యూల్ ఇలా..సెప్టెంబర్ 15: పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ. 18న ప్రతి పాఠశాల నోటీసు బోర్డులో తల్లిదండ్రులతోకూడినఓటరు జాబితాను ప్రదర్శించాలి. సెప్టెంబర్ 25 న ఓటరు జాబితా తుది ప్రకటన (ఫైనలైజేషన్) చేయాలి. 29న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పాఠశాల యాజమాన్య కమిటీసభ్యులఎన్నికలు నిర్వహించాలి. మధ్యాహ్నం 1.30 గంటలకు: ఎన్నికైన సభ్యులతో చైర్మన్,వైస్‌చైర్మన్ ఎన్నికనిర్వహిం చాలి. మధ్యాహ్నం 2గంటలకు ఎన్నికైనపాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులతో ప్రతిజ్ఞ చేయిం చాలి. మధ్యాహ్నం 3నుంచి3.30గంటల వరకు: ఎన్నికైన పాఠశాలయాజమాన్యకమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించాలి. ప్రభుత్వ మార్గదర్శకా లకుఅను గుణంగాఎన్నికలప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలనిమండల విద్యాశాఖాధికారులు సూచించారు.ప్రతిపాఠశాలలోతల్లిదండ్రులకుము ందుగానే పూర్తి సమాచారాన్నిఅందించి, ఎన్ని కల ప్రక్రియ సజావుగాజరిగేలా చర్యలుతీసుకోవాలని తెలిపారు.

## ఓజోన్ పొరను పరిరక్షించుకుందాం

ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య



**గుంతకల్లు సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** ఓజోన్ పొరను ప్రతి ఒక్కరూ పరిరక్షించుకోవాలని మానవాళికి రక్షణ ఉంటుందని. ఎస్ కె పిప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య పిలుపునిచ్చారు. గురువారం కళాశాలలో అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సూర్యుని నుంచి వెలబడే అతి నీలా లోహిత కిరణాల నుంచి భూమిని ఓజోన్ పొర కాపాడుతుందని పేర్కొన్నారు. అయితే ఈ మధ్యకాలంలో పూజలు కొరకు చిల్లులు పడ్డాయని దీంతో సూర్యుడుంచబడి కిరణాలు నేరుగా భూమ్మీద రావడంతో క్యాన్సర్ వంటిరోగాలు వచ్చే అవకాశాలు ఎక్కువ శాతం ఉన్నాయన్నారు. ఓజోన్ పొరను కాపాడుకునేందుకు ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటికే అన్ని దేశాల ప్రభుత్వాలు కంకణం కట్టుకున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రవిశంకర్ శర్మ, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ కె హనుమంతు రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ పవన్ కుమార్ ,చరిత్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ గోపి నాయక్ విద్యార్థులు పాల్గొన్నారు.

## గాయపడిన వారిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్



**గుంతకల్లు ,సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రమాద శాత్తుగాయపడిన పాత కొత్తచెరువు గ్రామస్తులను, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ పరామర్శించారు. పట్టణంలోని సాయి కృష్ణ నర్సింగ్ హోమ్‌లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఆయన గురువారం ఆస్పత్రికి వద్దకు వెళ్లి వారిని పరామర్శించి ధైర్యాన్ని నూరు పోశారు. నర్సింగ్ హోమ్ కు చెందిన డాక్టర్ వెంకటేష్ కు మెరుగైన చికిత్స అందించాలని ఆయన కోరారు

## పార్థసారధి రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**సోమందేపల్లి టౌన్ సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన సోమందేపల్లి ఎన్టీఆర్ సర్కిల్లో యువనేత పార్థసారధి రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ బిజెపి ప్రస్థానం, నరేంద్ర మోడీ భారత ప్రధానమంత్రిగా మూడు పర్యాయాలు ఎన్నికైన సందర్భంగా చేపట్టిన పలు సంస్కరణలు ప్రస్తావించారు. మరో 20 ఏళ్ల పాటు దేశంలో బిజెపి పార్టీ అధికారంలో ఉంటుందన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేస్తున్న ఏకైక పార్టీ బిజెపి అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ కనుమరుగు అవుతుందన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో 2040 విజన్ దృష్టిగా దేశం ముందుకు పోతుందన్నారు. మోడీ నాయకత్వం దేశానికి అవసరం అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్నంతకాలం భారతదేశానికి ఎటువంటి ప్రమాదం చోటు చేసుకోదన్నారు. కుటుంబ సభ్యులు ఎవరైనా తోక ముడవాల్సిందన్నారు. కార్యక్రమంలో బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## డిఎల్ రోడ్‌లో ఘనంగా వినాయక నిమజ్జనం వేడుకలు

### లడ్డు వేలంపాటను దక్కించుకున్న విలేఖరి బోయ శ్రీనివాసులు..



**సోమందేపల్లి టౌన్ సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** వినాయక చవితి వేడుకలు సోమందేపల్లి మండల కేంద్రంలో అంగ రంగ వైభవంగా జరిగాయి. మూడు రోజులపాటు గణనాథుని కొలిచిన భక్తులు నిమజ్జనం వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో సుమారు 165 విగ్రహాలు ఏర్పాటు చేశారు. వాడవాడలో గణనాథునికి భక్తి ప్రపత్తులతో కొలవడం జరిగింది. ఈ నేపథ్యంలో డియల్ రోడ్లో కనుల పండుగ గా వినాయక నిమజ్జనం జరిగింది. జెడ్పిటిసి డిసి అశోక్ విగ్రహానికి 25000 వితరణ చేశారు. బిజెపి యువనేత పార్థసారథి రెడ్డి పదివేలు అందించారు. మాజీ సర్పంచ్ టైగర్ బ్రాండ్ డిసి ఈశ్వరయ్య 5000 అందించారు. నిమజ్జన కార్యక్రమం అత్యంత వైభవంగా కొనసాగింది. వినాయక విగ్రహం ఎదుట జరిగిన లడ్డు వేలం పాటలో బోయ శ్రీనివాసులు విలేకరి లడ్డు వేలం పాటను దక్కించుకోవడం జరిగింది. కార్యక్రమంలో బోయ మనోజ్, బోయ మధు, రాయల్ మంజునాథ్, రాయల్ ప్రదీప్, సన్న, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా డా సుందరేశ్వరరావు



**ధర్మవరం సెప్టెంబర్ 17 మనంన్యూస్** : కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా డా. సుందరేశ్వరరావు నియమితులయ్యారు. గతంలో కడప ప్రభుత్వఆర్ట్స్ కళాశాలలో తెలుగు అధ్యాపకుడిగా విధులు నిర్వహించిన ఆయనకు పదోన్నతి లభించడంతో ధర్మవరం కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా నియమించారు.నూతన ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించనున్న డా. సుందరేశ్వరరావు నియామకం పట్ల కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, కళాశాల ప్రగతికి కృషి చేస్తానన్నారు.

## వినాయక లడ్డును కైవసం చేసుకున్న చట్టా లక్ష్మీనారాయణ స్వామి



**ధర్మవరం సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** స్థానిక మారుతి రాఘవేంద్ర స్వామి గుడి వద్ద ఏర్పాటుచేసిన వినాయక మండపం గత మూడు రోజులుగా పూజలను అందుకుంటున్నారు. తదుపరి చివరి రోజు వినాయకుని లడ్డూను వేలంపాట నిర్వహించగా చట్టా లక్ష్మీనారాయణ స్వామి మాజీ టౌన్ బ్యాంక్ అధ్యక్షు లు, టిడిపి పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు 41 వేల రూపాయలకు లడ్డూను కైవసం చేసుకున్నారు. ఈ లడ్డును కైవసం చేసు కోవడం పట్ల చట్ట లక్ష్మీనారాయణ స్వామి సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలతో కార్యక్రమం ముగిసింది.

## ఆసుపత్రిలో అన్నదానం కార్యక్రమం



**ధర్మవరం, సెప్టెంబరు 17 మనంన్యూస్ :** ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో యువర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం రోగులు, వారి సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 300 మందికి భోజనాలు ఏర్పాటు చేసి పొలా ప్రభాకర్, శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ కేతా లోకేష్, రమేష్ తదితరులు వడ్డించారు. ఈ సందర్భంగా యువర్ ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ.. ప్రతి గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులు, సహాయకులకు భోజన వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. గత12ఏళ్లుగా నిరంతరంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రోగులకు, వారి సహాయకులకు భోజనం అందించడమే లక్ష్యంగా ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు

## విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ



**ధర్మవరం, సెప్టెంబరు 17, మనంన్యూస్ :** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ వసతి గృహాల్లోని విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ సూచనల మేరకు ఆయన నియోజకవర్గ ఇన్‌ఛార్జి హరీష్‌బాబు గురువారం ఈ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని గుట్టకిందపల్లి వద్ద ఉన్న బీసీ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన హరీష్‌బాబు.. ఇంటర్, డిప్లొమా చదువుతున్న విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేశారు. అనంతరం దుర్గానగర్ లోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహానికి వెళ్లి 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హరీష్‌బాబు మాట్లాడుతూ ప్రధాని మోదీ జన్మదినాన్ని వేడుకలకే పరిమితం చేయకుండా విద్యార్థులకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో నిర్వహించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు విద్యే ప్రధాన ఆధారమని, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థులు ఇబ్బందులు లేకుండా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే మంత్రి ఆకాంక్ష అని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ధర్మవరం ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు మంత్రి ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు ప్రకాష్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు జింక చంద్ర, కుంచుపు నారప్ప, వేణు, అక్కులప్ప, వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.



## చదువుతోపాటు క్రీడలపైనా దృష్టి సారించాలి

### – బ్లాక్‌బెల్ట్ సాధించిన క్రీడాకారులకు మంత్రి సత్యకుమార్ అభినందనలు



**ధర్మవరం సెప్టెంబర్ 17,మనంన్యూస్ :** చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి ఆరోగ్యంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు. మల్టీస్టార్ బుడోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో బ్లాక్‌బెల్ట్ సాధించిన క్రీడాకారులకు మంత్రి చేతుల మీదుగా బ్లాక్‌బెల్ట్‌లు, ప్రశంసాపత్రాలను అందజేశారు.ధర్మవరం కళాజ్యోతి సర్కిల్‌లోని జెడ్పీ జీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో కరాటే మాస్టర్ ఎస్. ఇనాయత్ భాషా ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ పరీక్ష నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న అఘాయిత్యా లను ఎదుర్కొనేందుకు కరాటే వంటి ఆత్మరక్షణ క్రీడలను నేర్చుకోవడం ఎంతో ఉపయోగకరమ న్నారు. కరాటే శిక్షణ ద్వారా ఆత్మవిశ్వాసం, ఆత్మరక్షణ సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. అత్యవసర సమయాల్లో ఇతరులకు కూడా సహాయం చేసే సామర్థ్యం పెంపొందుతుందన్నారు.క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి స్పోర్ట్స్ కోటా కింద 3 శాతం రిజర్వేషన్‌కు సంబంధించిన ఉద్యోగ అవకాశాల్లో ధ్రువపత్రాలు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ కరాటే, జూడో వంటి క్రీడలను నేర్చుకోవాలనిసూచించారు. క్రీడాకారులకు తమ వంతు పూర్తిసహాయ సహకారాలుఅందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీ జీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాల పీడీ స్వరూప, సంద జగన్నాథం, సీనియర్ ఇన్‌స్పెక్టర్ జి. నవ్యశ్రీ, ఏ. ఉదయ్, కొండఅర్చన, కరాటే కోచ్ ఎస్. ఇనాయత్ భాషా, క్రీడాకారులు,వారి తల్లిదండ్రులుపాల్గొన్నారు. బ్లాక్ బెల్ట్‌లు,ప్రశంసాపత్రాలు అందుకోవడంతో క్రీడాకారులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.



## విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా మంత్రి సవిత ఘన నివాళులు



**పెనుకొండ సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా రాష్ట్ర చేనేత, బీసీ సంక్షేమ శాఖల మంత్రి సవిత విశ్వకర్మ భగవానుడికి ఘన నివాళులు అర్పించారు. శిల్పులు, వృత్తి నిపుణులు, చేతివృత్తిదారులు, కార్మికులకు విశ్వకర్మ భగవానుడు ఆరాధ్య దైవమని ఆమె పేర్కొన్నారు. విశ్వకర్మ భగవానుడి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించడం అభినందనీయమన్నారు. విజయవాడలో రాష్ట్ర స్థాయి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విశ్వకర్మ భగవానుడి స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని,ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు చేతివృత్తిదారులు, కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు.గీత, వడ్డెర, చేనేత తదితర సంప్రదాయ వృత్తులపై ఆధారపడిన వారికి ఆర్థికంగా మేలు జరిగేలా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామనితెలిపారు.లంకానగరం, ద్వారక, ఇంద్రప్రస్థం వంటి అద్భుత నగరాల నిర్మాణంతో విశ్వకర్మ భగవానుడు నిర్మాణ నైపుణ్యానికి ప్రతీకగా నిలిచారని అన్నారు.ఆధునిక నగరాల నిర్మాణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశేష కృషి చేశారని, సైబరాబాద్‌తో పాటు అమరావతి నిర్మాణానికి ఆయన కృషి చేస్తున్నారని మంత్రి సవిత పేర్కొన్నారు. వృత్తిదారులు, కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుందనితెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య,పట్టణ కన్వీనర్ శ్రీరాములు, డ్వాక్రా రామాంజనేయులు, రాము, నంజుండ, చంద్రకాంతమ్మ, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జక్కేపల్లిలో ఘనంగా రాధాస్వామి తత్సంగం

### – ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వా చైర్మన్ లక్ష్మీ నారాయణ



**మడకశిర, సెప్టెంబర్ 17,మనంన్యూస్:** మడకశిర మండలం, మె ళవాయి పంచాయతీ జక్కేపల్లి గ్రామంలో గురువారం రాదాస్వామి వారి తత్సంగం ను భక్తులు భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. ఈ భక్తి కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్. లక్ష్మీ నారాయణ లతో పాటు మె ళవాయి మాజీ సర్పంచ్ జక్కేపల్లి నారాయణగౌడలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు రాదా స్వామి తత్సంగం గురువులు శ్రీ రామ్ సింగ్ దీవెనలు అందుకున్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా వారు తత్సంగం కార్యక్రమంలోపాలుపంచుకున్నారు.మహామంగళ హారతి, తీర్థ ప్రసాదం స్వీకరించారు. అనంతరం అగళి మండలం, మధుడి గ్రామంలో నిర్వహించిన శ్రీ వీరభద్రస్వామి,శ్రీరంగనాథస్వామి, కొల్లా పురదమ్మ దేవతలజలదిఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.తమ ఆహ్వానం మన్నించి స్వామి వార్ల జలది మహోత్సవంలో పాల్గొన్న వారికి నిర్వాహకులు కాషాయం కండువా వేసి, పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అగళి జడ్పీటీసీ ఉమేష్, టిడిపి మండల కన్వీనర్ మదుడితిప్పేస్వామి, మార్కెట్‌యార్డ్‌డైరెక్టర్ కెంచప్ప యాదవ్, తదితరులు నాయకులు, జలది ఉత్సవం నిర్వాహకులు భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.



# రైలులో ప్రసాదం ఇచ్చి.. అపస్మారక స్థితిలోకి!

– మహిళా ప్రయాణికురాలిపై అనుమానం.. ధర్మవరం రైల్వే పోలీసులకు ఫిర్యాదు



**ధర్మవరం సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** రైలులో ప్రసాదం పేరుతో ఓ పదార్థాన్ని ఇచ్చి దంపతులను అపస్మారక స్థితిలోకి తీసుకెళ్లి, మహిళ మెడలోని బంగారు మంగళసూత్రం చైన్‌ను అపహరించినట్లు అనుమానిస్తూ ధర్మవరం రైల్వే పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ ఘటన కర్ణాటకఎక్స్‌ప్రెస్‌లో చోటుచేసుకున్నట్లు బాధితులు పోలీసులకు రైల్వే సీఐ నాగేశ్వరరావు వివరించారు. ఫిర్యాదు వివరాల ప్రకారం.. మంత్రాలయంలో నివాసముంటూ భారత నౌకాదళంలో పనిచేస్తున్న వ్యక్తి తన భార్య సునీత తో కలిసి ఈ నెల 13న షిర్డీ సాయిబాబా దర్శనానికి వెళ్లారు. అనంతరం ఈ నెల 15న కోపర్గావ్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి తెల్లవారుజామున సుమారు 4.45 గంటలకు 12628 కర్ణాటక ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం ప్రారంభించారు. ప్రయాణంలో భార్య వేరే బోగీలో ఉండగా.. కొంతసేపటి తర్వాత ఆమె ఉన్న మహిళల బోగీకి వెళ్లినట్లు ఫిర్యాదుదారు తెలిపారు. అక్కడ భార్యతో కలిసి రాత్రి భోజనం చేశారు. భోజనం అనంతరం అదే బోగీలో ఉన్న ఓ మహిళా ప్రయాణికురాలు వారికి ‘చిక్కీ’ తరహాలో ఉన్న ప్రసాదాన్ని ఇచ్చినట్లు పేర్కొన్నారు. దానిని తిన్న తర్వాత ఇద్దరూ నిద్రలోకి జారుకున్నారని తెలిపారు. మహిళల బోగీలోనే నిద్రించాలని సూచించడంతో తాను కూడా అక్కడే నిద్రించినట్లు వివరించారు. కొంతసేపటి తర్వాత తాము ఇద్దరూ అపస్మారక స్థితిలో ఉన్నట్లు గుర్తించినట్లుఫిర్యాదులోపేర్కొన్నారు. అనంతరం స్పృహలోకి వచ్చిన తర్వాత ధర్మవరం రైల్వే స్టేషన్‌లో రైలు దిగారు. ఆ సమయంలో భార్య మెడలో ఉండాల్సిన సుమారు 50 గ్రాముల బరువున్న బంగారు మంగళసూత్రం చైన్ కనిపించలేదని గుర్తించారు. సమాచారం అందుకున్న ఆర్పీఎఫ్రై ల్వే సీఐ నాగేశ్వరరావు జీఆర్పీ/ఆర్పీఎఫ్ సిబ్బంది దంపతులను చికిత్స నిమిత్తం ధర్మవరం ప్రభుత్వ



ఏరియాఆసుపత్రికితరలించారు. చికిత్స అనంతరం ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయిన వారు.. ఈ నెల 16న రాత్రి సుమారు 7.30 గంటలకు ధర్మవరం రైల్వే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఘటనపై ఫిర్యాదు చేశారు. తమకు ప్రసాదం ఇచ్చిన మహిళపై అనుమానం ఉందని పేర్కొంటూ, ఘటనపై విచారణ జరిపి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఫిర్యాదు ఆధారంగా రైల్వే పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

# చివరి గడువులోనూ తాళాలే..!

▪ పింఛన్ దరఖాస్తుకు వెళ్లిన చేనేత కార్మికులకు నిరాశ ▪ చేనేత పింఛన్ దరఖాస్తుదారుల ఆవేదన



**ధర్మవరం సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** చేనేత పింఛన్‌కు దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన కార్మికులకు హ్యాండ్లూమ్ క్లస్టర్ కార్యాలయంలో అధికారులు అందుబాటులో లేకపోవడంతో గురువారం ఆందోళన వ్యక్తం చేశారు. ధర్మవరం మార్కెట్‌యార్డు కార్యాలయ ప్రాంగణంలోని మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ కార్యాలయానికి తాళాలు వేసి ఉండటంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చేనేత కార్మికులు నిరసన తెలిపారు. చేనేత పింఛన్‌కు దరఖాస్తు చేసుకునేందుకు గురువారం చివరి తేదీ కావడంతో కార్యాలయానికి వచ్చిన తమకు దరఖాస్తులు సమర్పించే అవకాశం లేకపోయిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యాలయం మూసిఉండటంతో దూర ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు నిరాశతో వెనుదిరగాల్సి వచ్చింది. ఈ సందర్భంగా చేనేత కార్మికులు మాట్లాడుతూ.. బుధవారం కూడా దరఖాస్తుల కోసం కార్యాలయానికి వస్తే మధ్యాహ్నానికే తాళాలు వేశారని తెలిపారు. కనీసం గురువారం తమ దరఖాస్తులను అధికారులకు అందజేయవచ్చని ఆశించి మరోసారి కార్యాలయానికి వచ్చినా తాళాలు తీయకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నా మని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునే చివరి తేదీ కావడంతో తమకు మరో అవకాశం కల్పించాలని వారు కోరారు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తగిన చర్యలు తీసుకుని అర్హులైన చేనేత కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ౖ దరఖాస్తుల స్వీకరించడానికి అధికారులు నియమించాం: అప్పోజీ, మెగా క్లస్టర్ హ్యాండ్లూమ్ ఏడి, ధర్మవరం చేనేత కార్మికులు పింఛన్ దరఖాస్తులు స్వీకరించడానికి కార్యాలయం వద్ద సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది. మిగిలిన అధికారులు చేనేత కార్మికులు అందించినపింఛన్‌దరఖాస్తులను పరిశీలన చేయడానికివెళ్లారు. మిగిలినచేనేతకార్మికులు నేడు కార్యాలయం వద్దకు విచ్చేసి దరఖాస్తులు అందించాలి.

# ప్రాచీన ఉరుములు, కొమ్ము కళలకు గుర్తింపు కల్పిస్తాం

మాల మహానాడు కమిటీ వినతిపై మంత్రి సవితమ్మ హామీ

**పెనుకొండ సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** ప్రాచీన కళలైన ఉరుములు, కొమ్ము కళాకారులకు పింఛన్ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి ఎస్. సవితమ్మ హామీ ఇచ్చారు. గురువారం శ్రీ సత్యసాయి జిల్లా మాల మహానాడు కమిటీ ప్రతినిధులు, ఉరుము కళాకారులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను వివరిస్తూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఎం.ఎన్. మూర్తి, గుడిబండ అధ్యక్షులు ఎం.ఆర్. మూర్తి, న్యాయ సలహాదారు, ప్రముఖ న్యాయవాది కృష్ణమూర్తి, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ గొల్లపల్లి నాగేంద్ర, శివప్ప తదితరులు మంత్రి సవితమ్మకు పట్టు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. అనంతరం ప్రతినిధులు మాట్లాడుతూ జివో యంయస్ .199, తేదీ 6-12-2018 ద్వారా డప్పు, చర్మకారులకు (ట్రెడిషనల్ క్యాంబులర్స్) పింఛన్ సౌకర్యం కల్పించినప్పటికీ, ప్రాచీన కళలైన ఉరుములు, కొమ్ము కళలను అందులో చేర్చలేదని తెలిపారు. తరతరాలుగా తమ కులవృత్తిలో భాగంగా ఈ కళలను కొనసాగిస్తున్న కళాకారులకు కూడా పింఛన్ సౌకర్యం కల్పించేలా జీవోను సవరించాలని కోరారు. తమ ప్రాచీన కళలకు గుర్తింపు కల్పించే అంశాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సంబంధిత శాఖల మంత్రుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, కేబినెట్



సమావేశంలోనూ ఈ విషయంపై తమ వంతుగా చర్చించి న్యాయం చేయాలని మంత్రి సవితమ్మను కోరారు. వారి వినతిపై మంత్రి సవితమ్మ సానుకూలంగా స్పందించారు. వెంటనే ఫ్యాక్స్ ద్వారా సంబంధిత శాఖకు ప్రతిపాదన పంపడంతో పాటు, తదుపరి కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి దృష్టికి ఈఅంశాన్నితీసుకెళ్తామని తెలిపారు. ఉరుములు,కొమ్ముతదితర ప్రాచీన సంప్రదాయ కళలకు గుర్తింపు కల్పించి, జీవోను సవరించి అర్హులైన కళాకారులకు పింఛన్ మంజూరు చేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఘనంగా క్వారీ యజమాని మైనారిటీ సెల్ నాయకుడు హిమమ్ సాబ్ కుమార్తె వివాహ వేడుకలు

హాజరైన మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి చైర్మన్ లక్ష్మీ నారాయణలు



**మడకశిర, సెప్టెంబర్ 17,మనంన్యూస్:** కర్నాటకకు చెందిన మధుగిరి తాలూక,హోసకెరలోని ఎచ్ఎస్ఆర్ సముదాయ భవనంలో గురువారం జరిగిన మడకశిర మండలం, ఉక్కడరంగాపురంనకు చెందిన క్వారీ యజమాని, ముస్లీమ్ మైనార్టీ సెల్ నాయకుడు హిమమ్ సాబ్ కుమార్తె శుభ వివాహ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్. లక్ష్మీ నారాయణలు హాజరై నూతన వధు వరులను దీవించారు. ఇరు కుటుంబాలకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. తమ ఆహ్వానం మన్నించి తమ కుమార్తె వివాహ వేడుకలకు హాజరైన వారికి శాలువా కప్పి, పూల హారాలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ముస్లీమ్ మైనార్టీ సోదర సోదరి మణులు, పాల్గొన్నారు.

# నేడు అమరాపురం రెవెన్యూ గ్రామాల్లో మూడవ రోజు రీ సర్వేకు హాజరు కండి

– రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకాలతో సిద్ధంగా ఉండాలి

– తహసీల్దార్ హనుమంతు



**అమరాపురం, సెప్టెంబర్ 17 మనంన్యూస్:** నేడు మూడవ రోజైన శుక్రవారం వారం నిర్వహించనున్న రీ సర్వేకు అమరాపురం గ్రామాల రైతులు తమ సాగు భూములు వద్ద ఉదయం 10గంటలకు తమ భూములకి సంబందించిన పట్టాదారు పాస్ పుస్తకాలతో హాజరు కావాల్సిందిగా తహసీల్దార్ బి. హనుమంతు తెలిపారు. గురువారం తన కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూ రీ సర్వే కార్యక్రమంలో భాగంగా నేడు శుక్రవారం వారం సర్వే నంబర్లు 8,9,10,11, 14,16,17,18,19,20 లో గల రైతులందరూ మీ యొక్క పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ తీసుకొని మీ పొలం దగ్గర ఉండి రీ సర్వే చేయించుకోవలసినదిగా అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ పుట్టరాజు విఆర్ఓ బాబా ఫక్రొద్దీన్, సచివాలయం సర్వేయర్ గురుమూర్తి, వి ఆర్ఎలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జనం...

పురవీధుల్లో నెలకొన్న సందడి.. భారీ బందోబస్తు



**ధర్మవరం సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన గణనాథుల విగ్రహాలను భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. యువతీ యువకులు డీజే పాటలకు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ, రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. గణనాథుడి ఊరేగింపులతో ధర్మవరం పురవీధులు కిటకిటలాడాయి. భక్తులుపెద్దసంఖ్యలోపాల్గొనివినాయకుడికి వీడ్కోలుపలికారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నిమజ్జన ప్రదేశాల వద్దబందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు.

## మడకశిరలో ఘనంగా లోక కల్యాణ మేళా

– కమిషనర్ మురళీధర్



**మడకశిర, సెప్టెంబర్ 17,మనంన్యూస్:** మడకశిర నగర పంచాయతీ కార్యాలయం లోని సమావేశ భవనం నందు గురువారం లోక కళ్యాణ మేళా కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కమిషనర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈలోక కళ్యాణ మేళా నందు పిఎం స్వానిధి కింద పీఎం స్వానిధి 2.0 నందు ప్రతి చిరు వ్యాపారస్తులకి మొదటి విడతగా రూ 15వేలు, రెండో విడతగా రూ 25వేలుమూడో విడతగా 50వేలు వరకు చిరువ్యాపారాల నిమిత్తం రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే రూ 50వేలు ఎలిజిబిలిటీ ఉన్నవారికి క్రెడిట్ కార్డు కూడా అప్లై చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు. తర్వాత వెండర్స్ అందరు డిజిటల్ ట్రాన్సాక్షన్స్ లను ఖరా కశీడింతంగా చేయాలని కమిషనర్ మురళీధర్ పలు సూచనలు, సలహాలు నిచ్చారు.6 మందికి రూ 15వేలు, రూ 25వేలు 4మందికి రుణ సౌకర్యంనకు సంబం ధించి ప్రొసీడి ఉంగ్స్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్, యూనియన్ బ్యాంక్ మేనేజర్, మెప్మా సిఐఐ నాగమల్లేశ్వరి, కార్యాలయం సిబ్బంది ఆర్పీలు, వేండర్స్‌లు పాల్గొన్నారు.



## అసిఫ్ ఆధ్వర్యంలో అన్నదానం



**అనంతపురం, సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం నగర ఉపాధ్యక్షులు, 1వ డివిజన్ నాయకులు ఆలూరు మహమ్మద్ ఆసిఫ్ ఆధ్వర్యంలో నగరంలోని 1వ డివిజన్ పరిధిలోని ఎర్రనేల కొట్టాలలోని మున్సిపల్ పార్కు వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో దాదాపు 250 మందికి పైగా భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మహ్మద్ ఆసిఫ్ మాట్లాడుతూ.. హిందూ ముస్లింలకు ఒక్కటేనని నిరూపించే మొహర్రం పండుగ ఒకటైతే.. వినాయక చవితి పండుగ మరొకటన్నారు. కుల మతాలకతీతంగా వినాయక చవితి పండుగను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. విఘ్నాలు తొలిగి ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆది గురువు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న పాండురంగప్ప కెఎన్ పల్లి సురేష్‌లు



**మడకశిర, సెప్టెంబర్ 17,మనంన్యూస్:** కలియుగ దైవం, తిరుమల శ్రీ వారిని రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ విఎం పాండురంగప్ప, తెలుగుదేశం పార్టీ రైతు రాష్ట్ర అధికారప్రతినిధి కెఎన్ పల్లి సురేష్ తదితరులు కలసి దర్శించుకున్నారు. గురువారం వారు ఉదయం విఐపి బ్రేకింగ్ దర్శనంలో భాగంగా వారు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. స్వామి వారి తీర్థ ప్రసాదం స్వీకరించారు. వీరివెంటరొళ్ల టిడిపి క్లస్టర్ కోకన్వీనర్ గుడ్డ గురుకి మారుతి, రొళ్ల మండలం టిడిపి నాయకులు నాగరాజు, రవికుమార్,నవీన్ కుమార్ లు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

▪ రోడ్డు ప్రమాదాలు జరగక ముందే అప్రమత్తం కావాలి ▪ డ్రంక్ అండ్ డ్రైవ్ పకడ్బందీగా అమలు చేయాలి ▪ జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం, కలెక్టరేట్ సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు రోడ్డు భద్రతా కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఎస్పీ జగదీష్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ ఒక ప్రమాదాన్ని నివారిస్తే ఒక తరాన్ని కాపాడిన వాళ్ళమవుతామని అభిప్రాయపడ్డారు. ప్రాణం ఎంతో విలువైనదని, రోడ్డు ప్రమాదాల మూలంగా ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు లేకుండా జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన



కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదాల బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, కల్వర్టులు, అండర్ పాస్‌ల వద్ద రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పోలీసు, రవాణాశాఖపక్కాప్రణాళికతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ రహదారులపై అవసరం మేరకు వేగ నిరోధకాల సూచిక బోర్డ్ లు ఏర్పాటు చేయాలన్నారు. మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ లేకుండా వాహనాలను నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.అత్యధిక శాతం ప్రజలు రోడ్డు ప్రమాదాల కారణంగానే ప్రాణాలు కోల్పోవడం జరుగుతోందన్నారు.జనాభాతో పాటు వాహనాల వినియోగం కూడా పెరుగుతున్న నేపథ్యంలో రవాణా శాఖ, అనుబంధ శాఖల అధికారులు రహదారుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి వాహన ప్రమాదాలను అరికట్టే దిశగా పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలన్నారు. నగరంలో ట్రాఫిక్ సు దృష్టిలో పెట్టుకుని పెయిడ్ పార్కింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. మార్కింగ్ ఇచ్చిన ప్రాంతాల్లోనే వాహనాలను పార్కింగ్ చేయాలన్నారు. నగరంలో ఖాళీ స్థలాలలో చెత్తకుప్పలు లేకుండా చర్యలు చేపట్టాలని డిపిఓ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.అండ్.బి ఈఈ, డిఎంహెచ్ఓ, ఏపీఎస్ఆర్టీసీ డిపోమేనేజర్,ట్రాఫిక్‌సిఐ, డిసిహెచ్ఎస్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా కరువును జాతీయ విపత్తుగా ప్రకటించండి



సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్

**గుంతకల్లు, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** జిల్లాలో ఏర్పడిన కరువును జాతీయ విపత్తుగా ప్రకటించాలని సిపిఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు జగదీష్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన గుంతకల్ మండలం లోని మల్లె పల్లి ,ధోనిముక్కల గ్రామాల్లో వర్షాభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాను రాయలసీమ పార్టీ కల్చర్ హబ్బని అనేక రకాలైన పండ్ల రకాలు ఎక్కడ పండుతాయి మరి అలాంటి పండ్ల చెట్లు కూడా నేడు ఎండిపోయి రైతన్న తీరని నష్టాన్ని కలిగిస్తున్నాయి. ప్రభుత్వం వెంటనే తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 8 సంవత్సరాలు 10 సంవత్సరాలు రైతులు ఎంతో పెంచుకున్న చెట్లని కూడా ఎండిపోయాయన్నారు. ఇంతటి పెద్ద విపత్తును రాష్ట్రప్రభుత్వంవెంటనే జాతీయ విపత్తుగా ప్రకటించాలన్నారు. ఈ విషయమై ఈనెల 18వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణతో పాటు రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య బృందం కలవనుందని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు బి గోవిందు ,జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి, ఏఐటీయూసీ అధ్యక్షుడు మహేష్ ,కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర ,రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి రామాంజనేయులు, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుల్లాయప్ప, ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు ఈశ్వరయ్య దాసరి శ్రీనివాసులు, ఉమర్ భాష,గద్దం భాష, ఆటో సూరి, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌కు భారీ గండి

▪ వృథాగా పోతున్న విలువైన జలాలు ▪ 12 గ్రామాల తాగునీటి భద్రతపై ఆందోళన

**డి.హిరేహాల్ సెప్టెంబర్ 17 మనంన్యూస్:** డి.హిరేహాల్ మండల పరిధిలోని గోడసల పల్లి గ్రామ సమీపంలోని శ్రీ సత్యసాయి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌కు భారీగా గండి పడటంతో నీరు వృథాగా పోతోంది. ఈ ట్యాంక్ ద్వారా మండల పరిధిలోని సుమారు 12 గ్రామాల ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు నీటి సరఫరా జరుగుతున్న నేపథ్యంలో గండి పడటం స్థానికంగా ఆందోళనకు కారణమైంది.ట్యాంక్‌కు గండి పడటంతో పెద్ద ఎత్తుననీరుబయటకు ప్రవహిస్తూ విలువైన జలాలు వృథా అవుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వర్షాభావ పరిస్థితులతో నీటి లభ్యతపై ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయం లో ఈ పరిస్థితి మరింత సమస్యగా మారే అవకాశం ఉందని వారు పేర్కొంటున్నారు.తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌కు పడిన గండిని పరిశీలించి యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతు న్నారు. తాగునీటి అవసరాలను దృష్టిలోఉంచుకుని నీటివృథాను అరికట్టి, రాబోయే రోజుల్లో 12 గ్రామాల ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు



తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.అధికారుల తక్షణ చర్యల కోసం గ్రామాల ప్రజల ఎదురుచూపు ట్యాంక్‌కు పడిన గండిని ఆలస్యం చేయకుండా పూడ్చి, నీటి నిల్వను కాపాడడంతో పాటు ఆయా గ్రామాలతాగునీటిఅవసరాలను నిరంతరం తీర్చేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా ఇంటీరియర్ కాంట్రాక్టర్ల సమావేశం

▪ ముఖ్య అతిథిగా హాజరైన సి.పి.ఐ గుత్తి నాయకుడు షేకు ▪ ఇంటీరియర్‌లో ఓక్స్ ప్రాముఖ్యతపై అవగాహన

**అనంతపురం సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** ఇంటీరియర్ కాంట్రాక్టర్ల సమావేశం గురువారం అనంతపురం జిల్లా కేంద్రంలో ఉన్న రోషన్ ఏజెన్సీస్ లో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి సి.పి.ఐ గుత్తి నాయకుడు షేకు ముఖ్య అతిథిగా హాజయ్యారు. ఇంటి నిర్మాణంలో మరీ ముఖ్యంగా ఇంటీరియర్ లో ఓక్స్ ప్రాముఖ్యతపై ఓక్స్ కంపెనీ అసిస్టంట్ మేనేజర్ ప్రవీణ్ ఇంటీరియర్ కాంట్రాక్టర్లకు అవగాహన కల్పించారు. సి.పి.ఐ గుత్తి నాయకుడు షేకు మాట్లాడుతూ ఇంటి నిర్మాణంలో ముఖ్యంగా ఇంటికి నాణ్యతతో పాటు లాంగ్ లైఫ్ చెదిరి పోని అలంకరణతో ఇల్లు అందంగా ఉండాలి అనుకునే వారు తప్పకుండా ఓక్స్ కంపెనీ మెటీరియల్ మాత్రమే వాడాలన్నారు. కార్యక్రమంలో ఓక్స్ కంపెనీ అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ రోషన్ ఏజెన్సీస్ గౌస్, సాజిద్, ఇంటీరియర్ డిజైనర్ మహబూబ్ పీరా, ప్రముఖ ఇంటీరియర్ కాంట్రాక్టర్ షా ఆలం పాల్గొన్నారు.



# స్వర్ణాంధ్ర లక్ష్యంగా ప్రభుత్వం విద్యా సంస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది

- శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ
- విశ్వవిద్యాలయం మరియు జిల్లాలో మైనారిటీల అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు తీరును సమీక్షించిన కమిటీ



**అనంతపురం, సెప్టెంబర్ 17 మనంన్యూస్ బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు గురువారం అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. విశ్వవిద్యాలయం మరియు జిల్లాలో మైనారిటీల అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు తీరును కమిటీ సమీక్షించింది. గుంటూరు ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ చైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్ నేతృత్వంలో సభ్యులు నంద్యాల ఎమ్మెల్సీ కాంట్రాక్టర్ ఇస్సాక్ బాషా, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ముందుగా సెనేట్ హాలులో విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు, బోధన మరియు బోధనేతర సిబ్బందితో కమిటీ సభ్యులు ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఎన్.వి.ఆర్. జ్యోతి కుమార్, రిజిస్ట్రార్ డా.ఇ.రమేష్ బాబు,మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ ఎన్.వి.ఆర్. జ్యోతి కుమార్ మాట్లాడుతూ, మైనారిటీల సంక్షేమ కమిటీ విశ్వవిద్యాలయాన్ని సందర్శించడం అభివృద్ధి కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడంతో పాటు సమ్మిళిత విద్యను ప్రోత్సహించేందుకు ఎంతో ప్రాధాన్యత కలిగినదని అన్నారు. మిజోరం విశ్వవిద్యాల యంలో 22 సంవత్సరాల పాటు పనిచేసిన తన అనుభవాన్ని గుర్తుచేస్తూ, విభిన్న సాంస్కృతిక, భాషా, జాతి నేపథ్యాలకు చెందిన విద్యార్థులు, పరిశోధకులతో కలిసి పనిచేసే



అవకాశం తనకు లభించిందన్నారు. భారతదేశ బలం భిన్నత్వంలో ఏకత్వమని పేర్కొంటూ, వివిధ రంగులు, రకాల పుష్పాలతో రూపొందిన పూలమాలను భారత దేశంతో పోల్చారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాల యానికి 45 సంవత్సరాల ఘనమైన వారసత్వం ఉందని, ప్రస్తుతం సుమారు 3,500 మంది విద్యార్థులకు విశ్వవిద్యాలయం విద్యను అందిస్తోందని, వీరిలో గణనీయమైన సంఖ్యలో విద్యార్థులు విశ్వవిద్యా లయ వసతి గృహాల్లో నివసిస్తున్నారని ఉపకులపతి తెలిపారు. అనంతపురం విద్యా, పారిశ్రామిక, పారిశ్రామికవేత్తల కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని, ఈ ప్రాంతంలో ప్రముఖ ఉన్నత విద్యా సంస్థలు ఉన్నాయని పేర్కొన్నారు. ఉన్నత విద్యలోకి ప్రవేశిస్తున్న విద్యార్థుల్లో గణనీయమైన సంఖ్యలో మొదటి తరం విద్యార్థులు ఉన్నారని, వికసిత్ భారత్ ఏ2047, స్వర్ణాంధ్ర ఏ2047 లక్ష్యాలను సాధించేందుకు ప్రభుత్వ ఆధ్వర్యంలోని విద్యా సంస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ప్రొఫెసర్ జ్యోతి కుమార్ అన్నారు. ఎస్ కే యు కి సుమారు 95 అనుబంధ కళాశాలలు ఉన్నాయని, విశ్వవిద్యాలయ విద్యార్థుల్లో సుమారు 55 శాతం మంది మహిళలు ఉన్నారని, పెద్ద సంఖ్యలో విద్యార్థులు స్కాలర్‌షిప్‌ల ద్వారా ఆర్థిక సహాయం పొందుతున్నారని తెలిపారు. స్కాలర్‌షిప్‌లు విద్యార్థులకు విలువైన ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నప్పటికీ, ఉన్నత విద్య ద్వారా విద్యార్థులకు పరిశ్రమలకు అనుగుణమైన జ్ఞానం, నైపుణ్యాలు కూడా అందించాల్సిన అవసరం ఉందని ఉపకులపతి పేర్కొన్నారు. మారుతున్న పారిశ్రామిక, ఉపాధి అవసరాలకు అనుగుణంగా విద్యా కార్యక్రమాలను రూపొందించాలని, విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి, ఔత్సాహికత, ఉపాధి సామర్థ్యాలను పెంపొందించాలని ఆయన సూచించారు. డా. బి.ఆర్. అంబేద్కర్, మౌలానా అబుల్ కలాం ఆజాద్, డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం విద్య, సామాజిక అభివృద్ధి, దేశ నిర్మాణానికి అందించిన స్ఫూర్తిదాయక సేవలను ఉపకులపతి గుర్తుచేశారు. విద్యార్థులు విస్తృతంగా పఠనం చేయాలని, నిరంతరం కొత్త విషయాలను నేర్చుకోవాలని, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, అత్యుత్తమ ప్రతిభను కనబరిచి దేశ భవిష్యత్తుకు అర్థవంతమైన సేవలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు.కమిటీ చైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ, సమాజ పరివర్తనలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని, దేశ అభివృద్ధికి విద్య ప్రాథమిక ఆధారమని అన్నారు. వికసిత్ భారత్ లక్ష్య సాధనకు సమాజంలోని అన్ని వర్గాల నిరంతర,సమిష్టికృషిఅవసరమని పేర్కొన్నారు. విద్యార్థులకు విద్యా అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. ప్రస్తుత పోటీ వాతావరణంలో కేవలం విద్యార్హతలు మాత్రమే సరిపోవని, విద్యార్థులు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సాంకేతిక నైపుణ్యాలు, ఇతర సాఫ్ట్ స్కిల్స్‌ను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా ఉద్యోగాలను సృష్టించే స్థాయికి విద్యార్థులు ఎదగాలని, ఔత్సాహికతను ప్రోత్సహించి స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులు తమ విద్యను కొనసాగించేందుకు ఆర్థిక సహాయం, స్కాలర్‌షిప్‌లు, వసతి గృహ సౌకర్యాలు సహా వివిధ సంక్షేమ చర్యలను అమలు చేస్తోందని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ముందుకు సాగాలని, వ్యవసాయం, పరిశ్రమలు, విద్యుత్ తదితర రంగాలతో పాటు అభివృద్ధి చెందుతున్న రంగాల్లో ఉపాధి అవకాశాలను బలోపేతం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా మైనారిటీల సంక్షేమ పథకాలు, రిజర్వేషన్ విధానాల అమలుపై సమావేశంలో స్వీకరించిన సూచనలు, అభిప్రాయాలను కమిటీ పరిశీలించి, తగిన సిఫారసులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సమర్పిస్తుందని ఆయన తెలిపారు.అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ, అనంతపురం జిల్లాలో మైనారిటీ సంక్షేమ పథకాలపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో ప్రత్యేక మైనారిటీ విద్యా సంస్థలను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని ప్రస్తావిస్తూ, మైనారిటీ ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలతో పాటు వసతి గృహాల ఏర్పాటును పరిశీలించాలని కోరారు. రాయలసీమ ప్రాంతంలో ముఖ్యంగా ఉద్యానవనం, ఆహార శుద్ధి, పారిశ్రామిక అభివృద్ధి రంగాల్లో అనేక అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. రానున్న సంవత్సరాల్లో పలు పరిశ్రమలు, పెట్టుబడి ప్రాజెక్టుల ద్వారా గణనీయమైన ఉపాధి అవకాశాలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఈ ప్రాంతంలో ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో కూడా అభివృద్ధి జరుగుతోందని, బోధనా రంగంతో సహా వివిధ రంగాల్లో నియామకాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు.నంద్యాల ఎమ్మెల్సీ కాంట్రాక్టర్ ఇస్సాక్ బాషా మాట్లాడుతూ, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు విద్యే కీలకమని, రాష్ట్రం, దేశ సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధిలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. విద్యార్థులు తమకు అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలు, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మైనారిటీల విద్యా అభివృద్ధి కేంద్రం ( సీఈడీఎం ) కార్యకలాపాలపై కూడా చర్చించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల కోసం సిఇ డిఎం యాప్, వెబ్‌సైట్ ద్వారా అందిస్తున్న కోచింగ్, మార్గదర్శక కార్యక్రమాల



గురించి తెలుసుకుని, విద్యార్థులు ఈ ఉపయోగకరమైన యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. మైనారిటీలకు సంబంధించిన ప్రవేశాలు, నియామకాల్లో రిజర్వేషన్ నిబంధనల అమలుపై కమిటీ సమీక్ష సమావేశం :అనంతరంఉపకులపతిసమావేశ మందిరంలో మైనారిటీలకు సంబంధించిన ప్రవేశాలు, నియామకాల్లో రిజర్వేషన్ నిబంధనల అమలుపై కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించింది. విశ్వవిద్యాలయ అధికారులు సంబంధిత రికార్డులను కమిటీకి సమర్పించి, సభ్యులు కోరినసమాచారం, వివరణలను అందించారు.కమిటీ సభ్యులు ఎస్కేయూ లోని అటల్ ఇన్క్యుబేషన్ సెంటర్ (ఏఐసీ) కార్యకలాపాల గురించి తెలుసుకుని ప్రత్యేక ఆసక్తి కనబరిచారు. ఏఐసి – ఎస్టేయు సీఈఓ చంద్రమౌళి ఇన్క్యుబేషన్ సెంటర్ కార్యకలాపాలు, స్టార్టప్‌లు, విజయాలు, ఆవిష్కరణ కార్యక్రమాలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అందిస్తున్న సహాయ సహకారాలను కమిటీకి వివరించారు. విద్యార్థులు, యువ ఆవిష్కర్తల్లో ఆవిష్కరణ, ఔత్సాహికత, స్టార్టప్‌ల అభివృద్ధిని ప్రోత్సహించేందుకు ఏఐసి – ఎస్కేయూ చేపడుతున్న కార్యక్రమాలను కమిటీ సభ్యులు అభినందించారు. కార్యక్రమం విద్యా అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, ఔత్సాహి కత, ఉపాధి మరియు మైనారిటీల సంక్షేమ చర్యలను మరింత బలోపేతం చేయడంపై చర్చలతో ముగిసింది.



# విశ్వబ్రాహ్మణ సోదరుల సంక్షేమం, అభివృద్ధికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది

అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబిక లక్ష్మీనారాయణ



**అనంతపురం సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** అనంతపురం పట్టణంలోని పాతూరులో ఏర్పాటు చేసిన శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని జయంతి సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమాలకు అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ స్థానిక ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ ని స్మరించుకొని అనంతరం సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ జెండాను ఆవిష్కరించి, అనంతరం నిర్వహించిన బైక్ ర్యాలీలో స్థానిక శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్



,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంగాచారి , సీనియర్ అడ్వకేట్ గురు ప్రసాద్, విశ్వకర్మ సంఘం నాయకులు, సోదరులు మరియు అభిమానులతో కలిసి పాల్గొన్నారు. విశ్వబ్రాహ్మణులు, విశ్వకర్మలు తరతరాలుగా తమ వృత్తి నైపుణ్యంతో సమాజ అభివృద్ధికి విశేష సేవలు అందిస్తున్నారని,గ్రామం నుంచి దేవాలయం వరకు ప్రజల అవసరాలను తీర్చడంలో వారి పాత్ర ఎంతో కీలకమని ఎంపీ అంబికా తెలిపాడు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మవర్గాల సంక్షేమం, అభివృద్ధికి ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన





వంటి పథకాల ద్వారా ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోంది. సంప్రదాయవృత్తులకుఅవసరమైనపనిముట్లు, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ జీవనోపాధికి తోడ్పాటు అందించడం ద్వారా వృత్తి దారులను మరింత బలోపేతం చేయడమే ఈ పథకాల లక్ష్యంఅన్నారు.శ్రీపోతులూరివీరబ్రహ్మేంద్రస్వామి మహోన్నతఆధ్యాత్మికవారసత్వాన్ని స్ఫూర్తిగాతీసుకునివిశ్వ బ్రాహ్మణులు అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నానని, విశ్వబ్రాహ్మణ సోదరుల సంక్షేమం, అభివృద్ధికినావంతుసహకారంఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

# ఆలింకో సౌజన్యంతో 454 మంది దివ్యాంగులకు 1,194 సహాయ పరికరాల పంపిణీ




**అనంతపురం, సెప్టెంబర్ 17 మనం బ్యూరో :** అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన దివ్యాంగులకు వివిధ రకాల సహాయ పరికరాలను అందజేసే కార్యక్రమం గురువారం అనంతపురం నగరంలోని ఎం.వై.ఆర్. కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. భారత ప్రభుత్వ సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఎ.ఎల్.ఐ.ఎం.సి.ఓ.ద్వారా అమలు చేస్తున్న ఎ.డి.ఐ.పి.వయోశ్రీ యోజన పథకాలలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు సహాయ పరికరాలను పంపిణీ చేశారు.అనంతపురం నియోజకవర్గానికి చెందిన 454 మంది దివ్యాంగులకు మొత్తం 1,194 సహాయ పరికరాలను పంపిణీ చేశారు. వీటి విలువ సుమారు రూ.70 లక్షలు. బ్యాటరీతో నడిచే మూడు చక్రాల సైకిళ్లు, వీల్‌చైర్లు, వినికిడి యంత్రాలు, చేతికర్రలు, సి.పి. చైర్లు, వాకర్లు తదితర సహాయ పరికరాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు.అదేవిధంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని కార్యక్రమంలో భారీ కేక్‌ను కట్ చేసి, ప్రధానమంత్రి జన్మదిన వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలతో ప్రధానమంత్రి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం స్ఫూర్తిదాయకమని, దివ్యాంగుల సంక్షేమానికి తమ వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. దివ్యాంగులకు అవసరమైన సహాయ పరికరాలు అందించడం ద్వారా వారి రోజువారీ జీవనంలో ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించి, మరింత స్వతంత్రంగా మరియు ఆత్మవిశ్వాసంతో జీవించేందుకు తోడ్పాటు అందించవచ్చని పేర్కొన్నారు.తన సొంత నిధుల నుంచి రూ.5 లక్షలు వెచ్చించి ఐదుగురు దివ్యాంగులకు మోటార్ సైకిళ్లను అందజేసినట్లు ఎం.పి తెలిపారు. అదే విధంగా సుమారు 300 మంది లబ్ధిదారులకు రూ.70 లక్షల విలువైన వినికిడి పరికరాలనుసి.ఎస్.ఆర్. నిధుల ద్వారా అందించేందుకు కృషి చేసినట్లు పేర్కొన్నారు. అనంతపురం జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షులు మరియు సంబంధిత అధికారుల విజ్ఞప్తి మేరకు దివ్యాంగుల భవనం కోసం స్థలం రిజర్వేషన్‌కు రూ.10 లక్షల నిధులు కేటాయించేందుకు కూడా ప్రత్యేక చొరవ తీసుకున్నానని ఎం.పి.తెలిపారు. అనంతపురం జిల్లాలోని ప్రతి దివ్యాంగుడి సంక్షేమం, అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. 2025 సంవత్సరంలో అనంతపురం జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎ.ఎల్.ఐ.ఎం.సి. ఓ.ఆధ్వర్యంలో దివ్యాంగులు మరియు వయోవృద్ధుల గుర్తింపు, కొలత శిబిరాలను నిర్వహించినట్లు ఎంపీ తెలిపారు. ఆయా శిబిరాల్లో గుర్తించిన అర్హులైన లబ్ధిదారులకు దశలవారీగా సహాయ పరికరాలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని దివ్యాంగులకు పెద్ద సంఖ్యలో లబ్ధి చేకూరేలా అర్హులైన వారిని ఎంపిక చేయడానికి కేంద్ర స్థాయిలో ప్రత్యేకంగా కృషి చేసిన పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణకి దివ్యాంగులు మరియు దివ్యాంగుల సంఘం నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతపురం నియోజకవర్గానికి సంబంధించిన సహాయ పరికరాల పంపిణీ కార్యక్రమం పూర్తయిన అనంతరం, మిగిలిన నియోజకవర్గాలకు సంబంధించిన పరికరాలు అందుబాటులోకి వచ్చిన వెంటనే అక్కడ కూడా పంపిణీ కార్యక్రమాలను నిర్వహిస్తామని ఎంపీ తెలిపారు. దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేరేలా ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగం,సంబంధితప్రభుత్వశాఖలు మరియు ఎ.ఎల్.ఐ.ఎం.సి.ఓ.అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పథకం నిజమైన విజయాన్ని సాధించేది అది అర్హులైన లబ్ధిదారుడి వరకు చేరినప్పుడేనని, అందువల్ల దివ్యాంగులు మరియు వయోవృద్ధుల అవసరాలను గుర్తించి వారికి అవసరమైన సహాయ పరికరాలను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిఎల్‌ఎస్‌ఏ కార్యదర్శి జి.అర్చన, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, జిల్లా హాస్పిటల్ కమిటీ సభ్యులు నరసింహులు, ఎడిసిసి చైర్మన్ కేశవరెడ్డి, ఎ.ఎల్.ఐ.ఎం.సి.ఓ. ప్రతినిధి సునీత, అధికారులు, విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులు, నాయకులు కొనకొండ్ల రాజేష్, సందిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పసుపుల శ్రీనివాసరెడ్డి, కార్పొరేషన్ సిబ్బంది, దివ్యాంగుల సంఘం ప్రతినిధులు, వసతి గృహ నిర్వాహకులు, పాల్గొన్నారు.













## ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న ఎంపి అంబిక



**అనంతపురం సెప్టెంబర్ 17 మనంన్యూస్** : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఆధ్వర్యంలో అనంతపురం క్లాక్ టవర్ వద్ద నిర్వహించిన రక్తదాన శిబిరంలో బీజేపీ నాయకులతో కలిసి అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని, వికసిత్ భారత్ - 2047 లక్ష్యంతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని,ఆయన జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతోజరుపుకోవడం ఎంతో అభినందనీయమని,రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేయవచ్చు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ , రాష్ట్ర కార్యదర్శి సంధిరెడ్డి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి, జిల్లా నాయకులు, యువ మోర్చానాయకులు,కార్యకర్తలుతదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## టిడిపి ఆలూరు ఇంఛార్జి జ్యోతిని కలిసిన రాజు



**పెద్దవడుగూరు సెప్టెంబరు 17 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండల కేంద్రానికి చెందిన టిడిపి నాయకడు కొత్తూరు నాగరాజు (జిరాక్స్ సెంటర్ రాజు) గురువారం కర్నూల్ జిల్లా ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇంఛార్జి వైకుంఠం జ్యోతిని మర్యాదూర్వకంగా కలిశారు. రాజు మొదటి నుంచి తెలుగదేశం పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పని చేస్తున్నారు. ఎస్సి సామాజక వర్గానికి చెందిన రాజు, తెలుగు దేశం పార్టీ ప్రముఖ జిల్లా నాయకుడు పెద్దవడుగూరు మండలానికి చెందిన యువ నాయకుడు చిన్నవడుగూరు దివాకర్ రెడ్డికి అనుచరుడు. రాజుకి పెద్దవడుగూరు మండలలంలో ఎస్సీ సామాజికవర్గంలో మంచి పరిచయాలు, సత్సంబంధాలు ఉన్నాయి.

## కన్నీరు పెట్టించిన వేరుశనగ

### పంటకోత ప్రయోగాల్లో దిగుబడి సున్నా

**బత్తలపల్లి, సెప్టెంబర్ 19 మనంన్యూస్:** ఖరీఫ్ సాగులో ఆరుగాలం శ్రమించి సాగు చేసిన వేరుశనగ పంట దిగుబడి సున్నా రావడంతో రైతులు కన్నీటి పర్వతమయ్యారు. మండలం పరిధిలోని సంఘాల రెవెన్యూ గ్రామం తంబాపురం గ్రామానికి చెందిన రైతులు టి. రాజేశ్వరమ్మ పొలంలో వేరుశనగ పంట కోత ప్రయోగాలు చేపట్టగా దిగుబడి సున్నా వచ్చింది. దీంతో అక్కడే ఉన్న రైతులు కన్నీటి పర్వతమయ్యారు. మరో రైతు కే. వెంకటరెడ్డి పొలంలో పంట కోత ప్రయోగాలు చేపట్టగా కేవలం ఒక కేజీ 50 గ్రాములు మాత్రమే దిగుబడి వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా గణాంకాధికారి కృష్ణా నాయక్ మండల సహాయ గణాంకాధికారి డాక్టర్. కెఎల్ఎన్ శర్మ, వీహెచ్ఎ హరిప్రియ రైతులు పాల్గొన్నారు.



## ఎంపి కార్యాలయంలో ఆశీర్వాద్ కా దియా కార్యక్రమం పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ




**అనంతపురం సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని అనంతపురంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో 'ఆశీర్వాద్ కా దియా' కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంటు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొని దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశ ప్రగతి, అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని, ఆయనకు ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించాడు. ప్రధానమంత్రిప్రజాసేవకు గుర్తుగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలతో పాల్గొని దీపాలు వెలిగించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని,ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద దీపాలు వెలిగించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి జన్మదిన శుభాకాంక్షలు, ఆశీస్సులు తెలియజేయాలన్నాడు.

## అచ్యుత్సాహానికి నిండు ప్రాణం బలి..

### డీజే శబ్దంతో ఒకరు మృతి..

**సోమందేపల్లి టౌన్ సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** వినాయక నిమజ్జనం వేడుకలు సోమందేపల్లి మండల కేంద్రంలో ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా పోలీసులు నెత్తి నోరు బాదుకుని డీజే లు వద్దు మహా ప్రభు. ప్రజల ప్రాణాలు ముఖ్యం. మిమ్ములను మీరు కాపాడుకోండి. అని చెవిలో సీసం పోసి పోలీసులు చెప్పిన రాజకీయ ఒత్తులతో సోముందేపల్లి మండల కేంద్రం డిజేశబ్దాలతోమారుమోగిపోయింది. ఈ సందర్భంగా బోయ శ్రీకాంత్ సాయి నగర్ నివాసి చనిపోవడం జరిగింది. ఒకరు గాయపడడం జరిగింది. పోలీసుల మాట పెడ చెవి పెడితే జరిగే అనర్థాలకు ఎవరూ బాధ్యులు కారు

# కలెక్టరేట్లో ఘనంగా భగవాన్ విశ్వకర్మ జయంతి

**-చేతివృత్తుల అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుంది**

**-జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**



**పుట్టపర్తి, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** సమాజ నిర్మాణంలో చేతివృత్తులది కీలక పాత్ర. తరతరాలుగా తమ నైపుణ్యంతో ప్రజల అవసరాలను తీర్చుతూ జీవన విధానంలో భాగమైన విశ్వకర్మ వృత్తుల వారిని గౌరవించుకోవడం మన సంప్రదాయంలో ప్రత్యేక స్థానం కలిగివుంది. ఈ నేపథ్యంలో శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్లో భగవాన్ విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ భగవాన్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ భగవాన్ విశ్వకర్మ విశ్వానికి తొలి శిల్పి, నిర్మాణకర్తగా గుర్తింపు పొందిన మహనీయుడని కొనియాడారు. దేవతలకు అవసరమైన దివ్య ఆయుధాలను సమకూర్చిన విశ్వకర్మ నేటి నిర్మాణ రంగ నిపుణులు, శిల్పులు, చేతివృత్తుల వారికి ఆదర్శమూర్తి అని పేర్కొన్నారు. కంసాలి తదితర విశ్వకర్మ వృత్తుల వారు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తమ నైపుణ్యంతో విశేష సేవలందిస్తూ సమాజానికి వెన్నెముకగా నిలుస్తున్నారని ప్రశంసించారు. సంప్రదాయ చేతివృత్తులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రధానంగా 'పీఎం విశ్వకర్మ' పథకానికి అర్హులైన వారు సరైన విధానంలో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తుల ప్రక్రియలో ఏవైనా లోపాలు ఉంటే వాటిని సరిచేసి అర్హులైన వారికి ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా జిల్లా యంత్రాంగం సహకరిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పథకాల దరఖాస్తు విధానంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని అర్హత ఉన్నవారంతా లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజేంద్రకుమార్ రెడ్డి, నైపుణ్యాభివృద్ధి అధికారి హరికృష్ణ, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను, శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు సభ్యుడు శ్రీనివాసులు, వివిధ వర్గాల కమ్యూనిటీ నాయకులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేమన సమాధి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన జేసీ తల్లిదండ్రులు





**గాండ్లపెంట సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** మండల పరిధిలోని కటారు పల్లి గ్రామంలో కొలువై ఉన్న ప్రపంచ ప్రసిద్ధి గాంచిన శ్రీ యోగివేమన ఆలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తల్లిదండ్రులు ఎమ్మెస్ ప్రసాద్, రాధా కుమారి గురువారం సందర్శించారు. ఆలయానికి చేరుకున్న వారికి శ్రీ యోగివేమన ఆలయ పీఠాధిపతి నంద వేమారెడ్డి సాదర స్వాగతం పలికి ఆలయ విశిష్టతను వివరించారు. అనంతరం వేమన సమాధిని దర్శింపజేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేకంగా గణపతి హోమం, రుద్ర హోమం, నవగ్రహ హోమం, వరుణ హోమం, ఆదిదేవుని హోమం, లక్ష్మీనారాయణ హోమం, దుర్గా హోమం, ఆరాధిత హోమం తదితర హోమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ హోమాల్లో ఎమ్మెస్ ప్రసాద్, రాధా కుమారి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పీఠాధిపతి నంద వేమారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. అనంతరం ఆలయ ప్రాంగణాన్ని వారు పరిశీలించారు. ఆలయ గోడలపై చెక్కిన యోగివేమన శతక పద్యాలను ఆసక్తిగా పరిశీలించి, వాటి భావాలు, వేమన బోధనలు, పద్యాల విశిష్టత గురించి ఆలయ పీఠాధిపతి నంద వేమారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. యోగివేమన సమాధి, ఆలయ చరిత్ర, ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాల గురించి కూడా ఆయన వివరించారు. వేమన తన పద్యాల ద్వారా సమాజానికి అందించిన సందేశాలు, మానవతా విలువలు, సామాజిక చైతన్యం వంటి అంశాలను పీఠాధిపతి వారికి వివరించారు. కటారుపల్లిలోని యోగివేమన ఆలయానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు, ఆధ్యాత్మిక ఆసక్తి ఉన్నవారు వస్తుంటారని తెలిపారు. ఆలయ ప్రాంగణంలో వేమన పద్యాలను గోడలపై చెక్కడం ద్వారా ఆయన బోధనలు భక్తులకు, సందర్శకులకు అందుబాటులో ఉండేలా చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆలయ పీఠాధిపతి నంద వేమారెడ్డి ఆలయానికి సంబంధించిన పలు విషయాలను వారికి వివరించడంతో పాటు వేమన సమాధి ప్రాశస్త్యాన్ని తెలియజేశారు. ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని ఎమ్మెస్ ప్రసాద్, రాధా కుమారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరసింహులు, ఆర్ఐ జాఫర్, వీఆర్వో రమణ తదితరులు పాల్గొన్నారు.

**తహసీల్దార్ పూజలు** : మండల పరిధిలోని కటారుపల్లి గ్రామంలో వెలసిన ప్రపంచ ప్రసిద్ధి గాంచిన శ్రీ యోగివేమన ఆలయాన్ని తహసీల్దార్ నరసింహులు గురువారం సందర్శించారు. ఆలయానికి చేరుకున్న తహసీల్దార్‌కు ఆలయ పీఠాధిపతి నంద వేమారెడ్డి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం వేమన సమాధిని దర్శించుకున్న తహసీల్దార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తహసీల్దార్ ఆలయ పీఠాధిపతి నంద వేమారెడ్డిని యోగివేమన చరిత్ర, ఆయన జీవిత విశేషాలు, సమాజానికి అందించిన సందేశాలు, వేమన శతకాల విశిష్టత గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జాఫర్, వీఆర్వో రమణ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా ఆకులేటి బాలకృష్ణ

**నార్పల: సెప్టెంబర్ 17మనం న్యూస్**

మండల బిజెపి ప్రధాన కార్యదర్శిగా ఆకులేటి బాలకృష్ణ నియమితులయ్యారు. ఈ ఎంపిక సందర్భంగా ఆకులేటి బాలకృష్ణ మాట్లాడుతూ.. బిజెపి జిల్లా అధ్యక్షులు కోనకొండ్ల రాజేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు కపాడం దామోదర్, మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డికికృతజ్ఞతలు తెలిపారు. తనపై విశ్వాసం ఉంచి తనకు ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు పార్టీ సిద్ధాంతాలను, విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని తెలిపారు.



# భక్తిశ్రద్ధలతో వినాయకునికి పూజలు



**నార్పల: సెప్టెంబర్ 17మనం న్యూస్ :** మండల కేంద్రంలోని కోట వీధి వద్ద ఉన్న పోలేరమ్మ గుడి వద్ద కొలువైన వినాయక విగ్రహానికి కాలనీవాసులు వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. పూజా కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించి, భక్తాదులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజలకు వినాయకుడు ఆయురారోగ్యాలను అందించాలని విశేష పూజలను నిర్వహించారు. ముఖ్యంగా మహిళలు వినాయకునికి మొక్కులు చెల్లించుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో మాయకుంట్ల విష్ణు ప్రియ, ఉపాసన పాల్గొని అద్భుతమైన నృత్యాలతో భక్తులను అలరించారు.

# కుందుర్పి ఎస్సీ కాలనీ దేవాలయాలకు రూ.2 లక్షలు విరాళం.

**-వితరణ దాత జీకే, క్రిష్ణమూర్తికి ఆ కాలనీ వాసులు కృతజ్ఞతలు**

**-యస్,కె, సుదర్శన్ రెడ్డి చేతులు మిదుగా నగదు అందజేత**



**కుందుర్పి, సెప్టెంబర్ 17, మనం న్యూస్:** మండల కేంద్రమైన కుందుర్పి ఎస్సీ కాలనీలో కొలువైన తిమ్మప్ప దేవాలయం , కొల్లాపురమ్మ దేవాలయాల రెండు నిర్మాణం కోసం బెస్తరపల్లి గ్రామ వాసి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ,బడుగు బలహీన వర్గాల నేత ,జీకే, కృష్ణమూర్తి పెద్ద మనస్సుతో రూ.2 లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చారు. ఈక్రమమలోనే గురువారం ఈ రూ.2 లక్షల రూపాయలు నగదును ఆలయాలు కమిటీ సభ్యులకు మలయనూరు గ్రామ మాజీ సర్పంచ్,వై,యస్,ఆర్,సిపి యువ నాయ కుడు,యస్,కె, సుదర్శన్ రెడ్డి చేతులు మీదుగా అందజేశారు. తిమ్మప్ప ఆలయానికి రూ, 1లక్ష,కొల్లాపురమ్మ ఆలయానికి రూ,1 లక్ష రూపాయలును జికె, కృష్ణమూర్తి అందజేసి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఆలయాల నిర్మాణానికి విరాళం అందించిన కళ్యాణ దుర్గం పారిశ్రామిక వేత్త,జీకే కృష్ణమూర్తికి ఎస్సీ కాలనీ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన చేరవేస్తున్న సామాజిక సేవలను వారు హర్షించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు, రాజగోపాల్, వెట్టి నరసింహులు, పెద్ద ఓబులేష్, గౌరిశ్రీ గోపాల్, అనుమేష్, ఆనందముని, నారాయణ స్వామి, కార్పెంటర్ ,బాబు,జె, రామాంజినేయులు, హను మంత రాయుడు, మారెప్ప, కొల్లప్ప, అంజనప్ప, శ్రీరాములు, ఆలయ కమిటీ సభ్యులు, ఆకాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

# నూతన పెన్షన్ దారులకు దరఖాస్తు గడువు పెంచాలి

**కుందుర్పి సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** ఇటివల వరుస సెలవులు వచ్చిన నేపథ్యంలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, డప్పు, చర్మ కళాకారులకు , పింఛన్ గడువు 30 రోజుల కేటాయించాలిని బసాపురం సిపిఐ నాయకుడు గురువారం రఘువీరా ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నూతన పలు పింఛన్లు మంజూరుకు గ్రామ సచివాలయంలో దరఖాస్తులు చేయడానికి వారం వ్యవధిలో ప్రభుత్వ సర్టిఫికెట్లు ఎలా వస్తాయి అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇబ్బందులను గుర్తించి గడువు పెంచే దిశగా ఆలోచన చేయాలిని వివరించారు. గ్రామ సచివాలయంలో, తాసిల్దార్ కార్యాలయంలో విఆర్వోలు, ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉండాలిని కోరారు. అలాగే తాసిల్దార్ కార్యాలయంలో సర్వరు ప్రాబ్లం, ఆన్లైన్ పనిచేయడం లేదు, సిస్టం సరిగా లేదు అని సచివాలయం సిబ్బంది పెన్షన్ దారులు వృద్ధులు, వికలాంగులను,, దళిత డప్పు కళాకారులు, చర్మకారులకు సమయం తక్కువ ఉన్నందువలన అప్లై కూడా చేసుకోలేని పరిస్థితుల్లో ఉన్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన వెంటనే కూటమి ప్రభుత్వం,పాలకులు అర్హులైన ప్రతి ఒక్క పింఛన్దారునికి పెన్షన్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# శ్రీ హిందూ అభయ వినాయకుడికి ఘనంగా పంచమ వార్షికోత్సవం

**- భక్తాదులకు నిత్యాన్న ప్రసాదాల పంపిణీ.**

**- తొలి ఏడాది నుండి ఆగమన కార్యక్రమాల ప్రత్యేకత.**



**హిందూపురం (మనం న్యూస్) సెప్టెంబర్ 17:** హిందూపురం పట్టణం నడిబొడ్డున గాంధీ సర్కిల్లో (ఐదు లాంతర్లు) శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నిర్మాణం జరుగు ప్రదేశం సమీపాన ఏర్పాటు చేసిన శ్రీ హిందూ అభయ వినాయక సేవాసమితి ఆధ్వర్యంలో నెలకొల్పిన శ్రీ హిందూ అభయ వినాయకునికి పంచమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రతి రోజూ వివిధ రకాల పూలతో వివిధ రూపాలలో గణపతికి పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కొంత మంది విలేకరులు గురువారం కమిటీ అధ్యక్షులు రాకేష్ , ఎం.వి. చరణ్ లను కలిసినప్పుడు వారీవిధముగా స్పందించారు. ప్రతి రోజు మధ్యాహ్నం రాత్రి రెండుపూటలా 15 వందల మంది నుండి 2 వేల మంది భక్తాదులకు నిత్యాన్నదాన ప్రసాదాల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా మూడవరోజు రుద్రాభిషేకం, నాలుగవ రోజు రథోత్సవం నిర్వహిస్తామన్నారు. వినాయకుని విగ్రహం ఏర్పాటు చేసిన తొలి ఏడాది నుండి ఆగమన కార్యక్రమాలు చేపట్టడం హిందూపురం పట్టణంలోని ఈ వినాయకుడి ప్రత్యేకత అన్నారు. 20 న నిమజ్జనం రోజు లడ్డు వేలం పాట నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. రాబోవు రోజులలో కూడా గణేష్ ని ప్రతిమను ఏర్పాటు చేసి నిత్య పూజలు, విశేష పూజలు,హోమాలు, సంప్రదాయ వేషధారణలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## వీధివ్యాపారులు లోకకళ్యాణ రుణ మేళాను సద్వినియోగం చేసుకోవాలి



**హిందూపురం (మనం న్యూస్) సెప్టెంబర్ 17.** హిందూపురం పురపాలక సంఘం మున్సిపల్ కమిషనర్ వి.మల్లికార్జున ఆదేశాల మేరకు గురువారం ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ హిందూపురం నందు లోక కళ్యాణ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రజలు వీధివిక్రయి దారులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్థిక అభివృద్ధి పెంపొందించుకోవాలని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ మేనేజర్ దయానంద్ ప్రజలకు తెలియజేశారు. అదే విధంగా మెప్మా అధికారి ఎల్.గంగులయ్య మాట్లాడుతూ ఈ లోక కళ్యాణ మేళా ద్వారా వీధివ్యాపారులు సులభతరంగా రుణాలు పొందగలరని అలాగే రుణాలను తిరిగి సక్రమంగా చెల్లిస్తే మరి రుణం పెంచి ఇవ్వగలరని దీనిని సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి పొందాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ బప్పా శంకర్, మెప్మా సీ.ఓ లు నాగేంద్ర, వరలక్ష్మి, గంగరత్న సదానంద,చిన్న నరసింహులు , డీఈవో ఇబ్రహీం ఖాన్, ఆర్పీలు, వీధి వ్యాపారులు తదితరులు హాజరయ్యారు.

## కోటవీధిలో వెలసిన వినాయకుడు



**నార్పల: సెప్టెంబర్ 17 మనం న్యూస్** మండల కేంద్రంలో కోటవీధిలో పెద్దమ్మ గుడి దగ్గర కొలువైన వినాయకుడు భక్తాదుల నుండి విశేష ప్రత్యేక పూజలు అందుకున్నాడు. మహిళా భక్తులు ఫల పత్ర పుష్పాలతో అలంకారం చేసి ప్రత్యేక పూజలతో తమ భక్తి శ్రద్ధలను చాటుకున్నారు. ప్రజలకు సుఖశాంతులు ఇవ్వాలని వేడుకున్నారు ఆయురారోగ్యాలను అందించి కరువు కాటకాల నుండి కాపాడాలని వినాయకునికి వేడుకున్నారు.

## దళిత గిరిజనులకు ఉద్యోగస్తులపై వేధింపులు అరికట్టాలి

**– కదిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యుడు బి రాంప్రసాద్ నాయక్**



**కదిరి,సెప్టెంబర్17మనంన్యూస్:** దళిత గిరిజనులు జరుగుతున్న వేధింపులు పై ఉన్నత అధికారులు కఠినంగా చర్యలు తీసుకోవాలని కదిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యుడు బి రాంప్రసాద్ నాయక్ అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ పనిచేస్తున్న దళిత గిరిజనులను చిన్నచూపు చూడడం అధికారులతో వేధింపులు చేయడం జీతాలు కట్ చేస్తామని ట్రాన్స్ఫర్లు చేస్తామని ఉద్యోగస్తులు ఆత్మగౌరాన్ని కాపాడాలని లేని పక్షంలో జాతీయ కమిషన్ ఫిర్యాదు చేశామని ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల పోలీసులు గిరిజన మహిళలపై వివిధ శాఖల పని చేస్తున్న ఉద్యోగస్తులు పైన ప్రశాంత జీవితాన్ని కొనసాగించాలని ఇప్పటికైనా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగినది.

## హిందూపురం - రొద్దం ఆర్టీసీ బస్సులు పునరుద్ధరణ

**హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు**



**హిందూపురం (మనం న్యూస్) సెప్టెంబర్ 17 :** హిందూపురం నుండి రొద్దంకు రెండు సర్వీస్ లు ఒక్కో సర్వీస్ ఆరు సింగల్ తో రెండు సర్వీసులు కలిసి 12 సింగల్స్ యధావిధంగా నడుపుచున్నట్లు డిపో మేనేజర్ మునిరామయ్య గురువారం పేర్కొన్నారు. హిందూపురం నుంచి కలిపి ,పీ. రొప్పాల, పెద్దమంతూరు మీదుగా రొద్దంకు ప్రతి రోజూ బస్సులు తిరుగుతూ ఉన్నాయి. బస్సులు యధావిధంగా పునరుద్ధరణ చేయడం పట్ల కె.మరువపల్లి, కలిపి, శేషాపురం,రొప్పాల,పెద్దమంతూరు, చెరుకూరు, లక్కసానిపల్లితిమ్మాపురం, చిన్నమంతూరు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ డిపో మేనేజర్ మునిరామయ్యకు ధన్యవాదాలు తెలిపారు.ఇక మీదట రోడ్డు నిర్మించే గుత్తేదారులు ప్రత్యామ్నాయ రోడ్డును ఏర్పాటు చేసి రోడ్డు నిర్మించాలని ప్రయాణికులు సూచిస్తున్నారు.

## గొల్లాపురంలో ఘనంగా వినాయక నిమజ్జనం

**హిందూపురం రూరల్ (మనం న్యూస్) సెప్టెంబర్ 17.** హిందూపురంరూరల్ పరిధిలోని గొల్లాపురం గ్రామంలో మూడు రోజులపాటు విశేషంగా పూజలు అందుకున్న గణనాథులకు గురువారం అత్యంత వైభవంగా నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆశేష భక్తుల నడుమ వేదమంత్రాలతో వినాయక విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథులకు వివిధ రకాల పుష్పాలతో అలంకరించి ట్రాక్టర్ల పై అధిరోహించి స్వామి వారిని ఊరేగింపు గావించారు. గ్రామస్తులు యువకులు ఎంతో ఉత్సాహంతో మేళ తాళాలతో సాంస్కృతి కార్యక్రమాలతో గణనాథుల నిమజ్జన శోభాయాత్ర వీధుల గుండా సాగింది. జై గణేష జై జై గణేశా అనే నామస్మరణంతో స్వామి వారిని ఊరేగిస్తూ నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విరివిగా భక్తాదులు పాల్గొని వినాయక నిమజ్జన శోభాయాత్ర తిలకించి స్వామివారికి పూజలు గావించి తమ భక్తిని చాటుకున్నారు. స్థానిక గ్రామ పెద్దలకు. రాజకీయ నాయకులకు. విరాళాలు అందించిన దాతలకు పూలమాలలు వేసి శాలవాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు.





## జిల్లా పరిషత్ కార్యాలయాన్ని హిందూపురం లో ఏర్పాటు చేయాలి

**– హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలి**





**హిందూపురం (మనం న్యూస్) సెప్టెంబర్ 17:** ఈ నెల 25 నుండి పాత 13 జిల్లాలకు చెందిన జిల్లా పరిషత్ (జెడ్పీ) కార్యాలయాలను కొత్తగా ఏర్పడిన జిల్లాలకు తరలించే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శ్రీ సత్యసాయి జిల్లా జిల్లా పరిషత్ కార్యాలయాన్ని హిందూపురంలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా ప్రజాప్రతినిధులను మరియు సంబంధిత అధికారులను హృదయపూర్వకంగా కోరుతున్నానని సీనియర్ న్యాయవాది టి.ఎం.డి. ఇందాద్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రస్తుతం పుట్టపర్తిలో ఇప్పటికే జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు అనేక ప్రభుత్వ కార్యాలయాలు పనిచేస్తున్నాయి. అయితే జిల్లా పరిషత్ కార్యాలయం కోసం తగిన ప్రభుత్వ భవనాలు అందుబాటులో లేకపోవడంతో మరోసారి అద్దె భవనాల్లో కార్యాలయం ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఏర్పడే అవకాశం ఉంది. దీనివల్ల ప్రభుత్వంపై ప్రతి నెలా లక్షల రూపాయల అద్దె భారం పడటమే కాకుండా ప్రజాధనం వృథా అయ్యే అవకాశం ఉంది. మరోవైపు హిందూపురం అన్ని విధాలా జిల్లా పరిషత్ కార్యాలయానికి అత్యంత అనువైన కేంద్రంగా ఉంది. ఇక్కడ ఇప్పటికే అనేక ప్రభుత్వ భవనాలు అందుబాటులో ఉన్నాయి. విస్తారమైన జనాభా, మెరుగైన రహదారి సౌకర్యం, రైల్వే మరియు జాతీయ రహదారి అనుసంధానం, అభివృద్ధి చెందిన వాణిజ్య కేంద్రం, పారిశ్రామిక వాడ, ఉద్యోగులకు నివాస సౌకర్యాలు, హోటళ్లు మరియు ఇతర మౌలిక వసతులు సమృద్ధిగా ఉన్నాయి.



జిల్లా పరిషత్ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు మరియు జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చే ప్రజలకు హిందూపురం చేరుకోవడం కూడా సులభంగా ఉంటుంది.జిల్లా పరిషత్ కార్యాలయాన్ని హిందూపురంలో ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వ వ్యయం తగ్గడమే కాకుండా ప్రజలకు మరింత మెరుగైన పరిపాలనా సేవలు అందే అవకాశం ఉంటుంది. ఇది శ్రీ సత్యసాయి జిల్లా సమగ్ర అభివృద్ధికి కూడా ఎంతో దోహదపడుతుంది.అందువల్ల హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, శ్రీ సత్యసాయి జిల్లా జిల్లా పరిషత్ కార్యాలయాన్ని హిందూపురంలో ఏర్పాటు చేయడానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలనికోరుతున్నానని ఇందాద్ కోరారు.

## మద్యం తాగిన వాహనం నడిపిన ఇద్దరికి జరిమానా

**డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసుల విస్తృత తనిఖీలు**



**గాండ్లపెంట సెప్టెంబర్ 17 మనం న్యూస్:** మండల పరిధిలోని రెక్కమాను గ్రామంలో గురువారం ఎస్ఐ సుమతి ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతున్న ఇద్దరు యువకులు పోలీసులకు పట్టుబడ్డారు. వీరు ఎంపీకుంట మండలం వెలిచలమలకు చెందిన వారిగా పోలీసులు తెలిపారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం కేసు నమోదు చేసి కదిరి న్యాయస్థానంలో హాజరుపరిచారు. కేసును విచారించిన న్యాయమూర్తి ఇరువురికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున మొత్తం రూ.20 వేల జరిమానా విధించినట్లు ఎస్ఐ సుమతి తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుమతి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. మద్యం మత్తులో వాహనం నడిపే సమయంలో వాహనంపై నియంత్రణ కోల్పోయే అవకాశం ఉండటంతో వాహనదారులతో పాటు రహదారిపై ప్రయాణించే ఇతరులకు కూడా ప్రమాదం పొంచి ఉంటుందని తెలిపారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడితే కేసులు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరుస్తామని, న్యాయస్థానం నిబంధనల ప్రకారం జరిమానా లేదా జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుందని ఎస్ఐ సుమతి హెచ్చరించారు. యువత మద్యం సేవించి వాహనాలు నడపకుండా కుటుంబ సభ్యులు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని ఆమె కోరారు. మండల పరిధిలో ప్రమాదాల నివారణకు వాహనాల తనిఖీలను నిరంతరం కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక నిఘా ఉంచుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాపు జేపీసీ మండల అధ్యక్షులుగా లక్ష్మీపతి రాయల్



**నార్పల: సెప్టెంబర్ 17మనం న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన లాడీల లక్ష్మీపతి రాయల్ మండల కాపు బలిజ జెపిసి అధ్యక్షులుగా ఎంపికయ్యారు. సంఘం చైర్మన్ అమ్మ శ్రీనివాస్ నాయుడు ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చారు. ఈ నియామకం సందర్భంగా లాడీల లక్ష్మీపతి రాయల్ మాట్లాడుతూ.. కాపు బలిజ జెపిసి అధ్యక్షులుగా తనను నియమించిన జేపీసీ చైర్మన్ శ్రీనివాస్ నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. కాపు బలిజల సంక్షేమానికి అభివృద్ధికి కృషి చేస్తానని, సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తానని లక్ష్మీపతి రాయల్ తెలిపారు.

## పట్టణ పరిశుభ్రతకే స్వచ్ఛత హీ సేవా వారోత్సవాలు

**హిందూపురం (మనం న్యూస్) సెప్టెంబర్ 17:** స్థానిక పట్టణంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హీ సేవా-2026 వారోత్సవాలు జరగనున్నాయి.



ఈ కార్యక్రమాన్ని మునిసిపల్ కమిషనర్ మల్లిఖార్జున , అసిస్టెంట్ మునిసిపల్ కమీషనర్ క్రాంతి కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ఈ స్వచ్ఛత హీ సేవా 2026 వారోత్సవాలలో భాగంగా పట్టణంలో 36 డస్ట్ బిన్ లను ఏర్పాటు చేయడం జరిగింది. పారిశుధ్య కార్మికులకు అవసరమైన పనిముట్లను అందించారు.నెట్ జీరో లక్ష్యాంగా వినాయక నిమజ్జన సమయంలో తడి చెత్త, పొడి చెత్త వ్యర్థాలు వేరు వేరుగా అందించి స్వచ్ఛ హిందూపురంలో భాగస్వాములు అవ్వాలని పేర్కొన్నారు. పట్టణంలో ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తను పరిశుభ్ర పరిచి, చెత్త చెదారమంతా చెత్త ట్రాక్టర్లకు తరలించి పుర ప్రజలందరూ ప్రతి ఇంట్లోనూ, బయట చుట్టుపక్కల ఉన్న చెత్తాచెదారంను ఉంచకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ని ఉపయోగించకూడదని, ప్లాస్టిక్ బ్యాగులు, ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ పేపర్లు లాంటివి వాడకం వలన ప్రజలందరూ అనారోగ్య పాలవుతున్నారని పేర్కొన్నారు.ప్రజలందరూ ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలని, మన హిందూపురాన్ని స్వచ్ఛ హిందూపురంగా తీర్చిదిద్దాలని తెలియజేశారు. ప్రజలందరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది మరియు సచివాలయం సెక్రెటరీలు పాల్గొనారు.

## నేడు పురంలో ఆర్‌డీటీ బాలుర క్రికెట్ సెలక్షన్స్

**హిందూపురం (మనం న్యూస్) సెప్టెంబర్17.** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన యువ క్రికెటర్లను గుర్తించి ప్రోత్సహించేందుకు రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్‌డీటీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ఆర్‌డీటీ రూరల్ క్రికెట్ టాలెంట్' కార్యక్రమం లో భాగంగా హిందూపురంలో బాలుర క్రికెట్ సెలక్షన్స్ సెప్టెంబర్ 18న నిర్వహించనున్నారు. హిందూపురం పట్టణంలోని గ్రౌండ్ మైదానంలో ఉదయం 9 గంటలకు సెలక్షన్స్ ప్రారంభమవుతాయి. అండర్-15, అండర్-18 విభాగాల్లో ఎంపికలు నిర్వహించనున్నట్లు ఆర్‌డీటీ స్పోర్ట్స్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ సాయి కృష్ణ తెలిపారు. హిందూపురం నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల్లోని పాఠశాలలు, కళాశాలలు, ఇతర సంస్థల్లో క్రికెట్ ఆడుతున్న ఆసక్తి ఉన్న బాలురు, యువ క్రికెటర్లు ఈ ఎంపికల్లో పాల్గొనవచ్చని తెలిపారు. 15 సంవత్సరాలలోపు, 18 సంవత్సరాలలోపు వయస్సు గల క్రీడాకారులకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సెలక్షన్స్‌కు హాజరయ్యే క్రీడాకారులు వైట్ డ్రెస్సు, క్రికెట్ షూస్, యూనిఫామ్‌తో పాటు సొంత క్రికెట్ కిట్ తీసుకురావాలని సూచించారు. సెలక్షన్ జరిగే మైదానంలోనే నేరుగా పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఆర్‌డీటీ క్రికెట్ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి, సెలక్షన్ కమిటీ సభ్యులు యుగంధర్, ప్రవీణ్, గ్రాస్‌రూట్ లెవెల్ కోఆర్డినేటర్, ఆర్‌డీటీ ప్రతినిధులు వెంకటేష్, విజయరాజు, యోగానంద్ తదితరుల పర్యవేక్షణలో ఈ సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు సాయి కృష్ణ తెలిపారు. ఆసక్తి ఉన్న యువ క్రికెటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కందికుంట

**పారిశుధ్య కార్మికులను అభినందించిన ఎమ్మెల్యే**




**కదిరి, సెప్టెంబర్ 17మనంన్యూస్:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినం సందర్భంగా కదిరి పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన "స్వచ్ఛత హి సేవ" కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ గురువారం పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రధాని నరేంద్ర మోదీ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేశ ప్రజల సేవలో ప్రధాని మోదీ ఆయురారోగ్యాలతో మరిన్ని సంవత్సరాలు కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రధాని మోదీ "స్వచ్ఛ భారత్" స్ఫూర్తితో నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులతో కలిసి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కదిరి పట్టణాన్ని పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పట్టణంగా తీర్చిదిద్దడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రతిరోజూ ప్రజల ఆరోగ్యం కోసం అంకితభావంతో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలను అభినందించారు. "పారిశుధ్య కార్మికులు మన పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతిరోజూ ఎంతో కష్టపడుతున్నారు. వారి సేవలను మనమందరం గౌరవించాలి. పరిశుభ్రమైన కదిరి నిర్మాణం కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాదు.. ప్రతి పౌరుడి బాధ్యత. ప్రజల సహకారంతోనే స్వచ్ఛ కదిరి సాధ్యమవుతుంది" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, తడి చెత్త--పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలని ప్రజలకు సూచించారు. మన ఇల్లు, మన వీధి, మన వార్డు పరిశుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. "స్వచ్ఛత ఒకరోజు కార్యక్రమంగా కాకుండా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి. స్వచ్ఛ కదిరి కోసం ప్రజలు, అధికారులు, పారిశుధ్య కార్మికులు సమన్వయంతో పనిచేయాలి" అని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్, స్వచ్ఛ్ ఆంధ్ర కమిషన్ డైరెక్టర్ ప్రవీణ్ భాను, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

**- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, పార్టీ నాయకులు,కార్యకర్తలు**



**కదిరి, సెప్టెంబర్17మనంన్యూస్:** పట్టణంలో భారతదేశ ప్రధానమంత్రి మాన్యశ్రీ నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కదిరిలోని ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేరున ప్రత్యేక అర్చన, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భారతదేశానికి నరేంద్ర మోదీ అందిస్తున్న సేవలు మరింత కాలం కొనసాగాలని, దేశ ప్రజలకు నిరంతరం సేవలందించే శక్తిని స్వామివారు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ బీజేపీ కదిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఎం.ఎస్. పార్థసారథి స్వామివారిని ప్రార్థించారు. అలాగే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "ఆశీర్వాద దీపం -- మన ఇంట్లో ఒక దీపం, ఒక ఆశీర్వాదం" కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని, తమ ఆశీర్వాదాలను ప్రధాని నరేంద్ర మోదీకి అందించాలని పిలుపునిస్తూ బీజేపీ కదిరి పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్, హాస్పిటల్ బోర్డు డైరెక్టర్ సామల కేశవ రెడ్డి, బీజేపీ కదిరి పట్టణ అధ్యక్షులు పిట్ల రామకృష్ణ , జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణవేణి, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు శ్రీ జయరాజ్, బీజేపీ సీనియర్ నాయకులు క్రిష్టప్ప, ఆవుల శంకర, యువమోర్చా రాష్ట్ర నాయకులు శ్రీహరి నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి బుడగల హరీష్ బాబు, రిహానా, పూజ, మధు, వాల్మీకి హరి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు. "మన ఇంట్లో ఒక దీపం -- ఒక ఆశీర్వాదం" కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబం ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీకి తమ ఆశీర్వాదాన్ని తెలియజేయాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు.

# విశ్వకర్మ జయంతి, ప్రధానమంత్రి ఘనంగా జన్మదిన వేడుకలు

**- పాల్గొన్న బిజెపి నేతలు,కార్యకర్తలు**



**కదిరి, సెప్టెంబర్17మనంన్యూస్:**-విశ్వకర్మ జయంతి మరియు భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా ధనుంజయ ఆధ్వర్యంలో గురువారం విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి హసనాపురం చంటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, విశ్వకర్మ వృత్తిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హసనాపురం చంటి మాట్లాడుతూ.. దేశ అభివృద్ధిలో సంప్రదాయ చేతివృత్తిదారుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విశ్వకర్మ వృత్తిదారుల ఆర్థిక సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనను అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకం ద్వారా సంప్రదాయ వృత్తిదారులకు నైపుణ్య శిక్షణ, ఆధునిక పనిముట్లు, రుణ సదుపాయం తదితర ప్రయోజనాలు అందుతున్నాయని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని దేశ ప్రజల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. విశ్వకర్మ వృత్తిదారులు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం నాయకులు, బీజేపీ సీనియర్ నాయకులు ఉత్తమ రెడ్డి, సుదర్శన్, జిల్లా మీడియా ఇంచార్జ్ డీల్ ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు మేకల నాగార్జున, నంది శెట్టి బాబు, ఓబుల్ రెడ్డి, ఎంఎస్ఎంఈ ఏపీవో దుర్గేష్ , పీఎం ఎఫ్ ఎం వెంకటేష్ కార్యకర్తలు, వృత్తిదారులు, స్థానికులు పాల్గొన్నారు.

# తాడేపల్లిలో సజ్జలతో మర్యాదపూర్వకంగా కలసిన నీలే రంగారెడ్డి

**-పెనుకొండ నియోజకవర్గ రాజకీయ పరిణామాలపై చర్చ**

**-కార్యకర్తల సమస్యలను సజ్జల దృష్టికి తీసుకెళ్లిన నీలే**



**గోరంట్ల, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డిని గోరంట్ల మండలం వానవోలు పంచాయతీ గుంటుపల్లి గ్రామానికి చెందిన నీలే రంగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పెనుకొండ నియోజకవర్గంలో కొనసాగుతున్న రాజకీయ పరిణామాలు, పార్టీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలు, నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై సజ్జల రామకృష్ణారెడ్డితో నీలే రంగారెడ్డి చర్చించారు. తనతో సుమారు 15 నిమిషాల పాటు సమయం కేటాయించి, తాను ప్రస్తావించిన అంశాలను సజ్జల రామకృష్ణారెడ్డి ఓపికగా విని చర్చించారని నీలే రంగారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సమయం కేటాయించి సమస్యలను తెలుసుకున్న సజ్జల రామకృష్ణారెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# విరబూసిన బ్రహ్మ కమలం.. పరిమళించిన పరిసరాలు

**--ఒకే మొక్కపై 60--70 పూలు.. గోరంట్లలోనూ సువాసనలు వెదజల్లిన బ్రహ్మ కమలం**

**గోరంట్ల, సెప్టెంబర్ 17 మనంన్యూస్**

రాత్రివేళ వికసిస్తూ తనదైన మధురమైన సువాసనతో పరిసరాలను పరిమళింపజేసే బ్రహ్మ కమలం పుష్పం ప్రకృతి ప్రేమికులను విశేషంగా ఆకట్టుకుంటుంది. తెల్లని రేకులతో దేదీప్యమానంగా వికసించే ఈ పుష్పం నుంచి వెలువడే సువాసన రాత్రి వేళ ఇంటి పరిసరాలను ఆహ్లాదకరంగా మారుస్తుంది. అరుదుగా కనిపించే బ్రహ్మ కమలం ఒకేసారి పెద్ద సంఖ్యలో వికసిస్తే ఆ దృశ్యం చూపరులకు కనువిందు చేస్తుంది.



గోరంట్ల పట్టణంలో జర్నలిస్ట్ క్రిష్టప్ప ఇంటి వద్ద ఉన్న చిన్న బ్రహ్మ కమలం మొక్క కూడా గురువారం రాత్రి సువాసనలు వెదజల్లుతూ దేదీప్యమానంగా విరబూసింది. చిన్న మొక్కపై అందంగా వికసించిన తెల్లని పూలు చూపరులను ఆకట్టుకోగా, వాటి నుంచి వెలువడిన పరిమళం ఇంటి పరిసరాలను ఆహ్లాదభరితంగా మార్చింది. ఇదే సమయంలో గోరంట్ల మండలం కొండాపురం పంచాయతీ చలమయ్యగారిపల్లెలో వెంకటలక్ష్మి, ముద్దుకృష్ణ దంపతుల ఇంటి వద్ద బ్రహ్మ కమలం మొక్క ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఈ మొక్కపై దాదాపు 60--70 పూలు ఒకేసారి వికసించాయి. తెల్లని పూలతో మొక్క మొత్తం నిండిపోవడంతో ఇంటి పరిసరాలు పూలతోటను తలపించాయి. ఒకేసారి పెద్ద సంఖ్యలో పూలు వికసించడంతో వెదజల్లిన మధురమైన సువాసన చుట్టుపక్కల ప్రాంతాన్ని పరిమళభరితంగా మార్చింది. విషయం తెలుసుకున్న స్నేహితులు, చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకుని బ్రహ్మ కమలం అందాలను ఆసక్తిగా తిలకించారు. ఒకే మొక్కపై ఇంత పెద్ద సంఖ్యలో పూలు వికసించడాన్ని చూసి మంత్రముగ్ధులయ్యారు. పలువురు పుష్పాలను తమ సెల్‌ఫోన్లలో చిత్రీకరించుకున్నారు. గోరంట్ల పట్టణంలో ఒక ఇంటి వద్ద చిన్న మొక్కపై బ్రహ్మ కమలం పూలు వికసించగా, చలమయ్యగారిపల్లెలో మరో మొక్కపై ఏకంగా 60--70 పూలు విరబూయడం ప్రకృతి అందాలకు నిదర్శనంగా నిలిచింది

# ఘనంగా దేశ ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

**-ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్, జ్యూస్ పంపిణీ**

**కుందుర్పి , సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వారి జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం మండల కేంద్రమైన కుందుర్పిలో భారతీయ జనతా పార్టీ నాయకులు , కార్యకర్తలు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి సందర్శించిన రోగులకు, వారి బంధువులకు నాయకులు ప్రజలకు బ్రెడ్, జ్యూస్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంకుటిత దీక్షతో నిరంతరం దేశాభివృద్ధికి, పేదల సంక్షేమమే ధ్యేయంగా పరితపిస్తూ శ్రమిస్తున్నారని,ఆయన చేరవేసిన సేవలను ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఆయన సమర్థవంతమైన నాయకత్వంలో భారతదేశం ప్రపంచ వేదికపై అగ్రగామిగా నిలుస్తోందని పేర్కొన్నారు, దేశ రక్షణ, ఆర్థిక వ్యవస్థ , సాంకేతిక రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని గుర్తు చేశారు. తద్వారా సమాజంలోని చివరి వ్యక్తికి కూడా సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యంతో అనేక సేవా పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రధాని మోడీ నిండు నూరేళ్ల ఆయు రారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. దేశానికి మరింత కాలం సేవ చేసే శక్తిని ఆ భగవంతుడు ప్రసాదించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ, జిల్లా ఉపాధ్యక్షుడు, ఆదినారాయణ ,అసెంబ్లీ కో-కన్వీనర్, కే. గంగాధర్, సీనియర్ నాయకులు,కె, భాస్కర్ , బి. రవి , మండల ఉపాధ్యక్షుడు, ఎల్. విజయ్ కుమార్ , మండల ప్రధాన కార్యదర్శి ,కిరణ్ కుమార్ , నాయకులు గోపాల్ , ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# టిడిపి ఆలూరు ఇంఛార్జి జ్యోతిని కలిసిన రాజు

**పెద్దవడుగూరు సెప్టెంబరు 17 మనం న్యూస్ :** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండల కేంద్రానికి చెందిన టిడిపి నాయకుడు కొత్తూరు నాగరాజు (జిరాక్స్ సెంటర్ రాజు) గురువారం కర్నూల్ జిల్లా ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇంఛార్జి వైకుంఠం జ్యోతిని మర్యాదూర్వకంగా కలిశారు. రాజు మొదటి నుంచి తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పని చేస్తున్నారు. ఎస్సీ సామాజికవర్గానికి చెందిన రాజు, తెలుగు దేశం పార్టీ ప్రముఖ జిల్లా నాయకుడు మరియు పెద్దవడుగూరు మండలానికి చెందిన యువ నాయకుడు చిన్నవడుగూరు దివాకర్ రెడ్డికి అనుచరుడు. రాజుకి పెద్దవడుగూరు మండలంలో ఎస్సీ సామాజికవర్గంలో మంచి పరిచయాలు, సత్సంబంధాలు ఉన్నాయి.



# జగరాజుపల్లి పాఠశాలల్లో కలెక్టర్ తనిఖీ

– ప్రత్యేక అధికారుల పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు
– మౌలిక వసతులు, పనులను పరిశీలించిన శ్యామ్ ప్రసాద్



**పుట్టపర్తి, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** జిల్లాలోని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం అందించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో జగరాజుపల్లిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ఏపీ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాలను జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భారత ప్రభుత్వ పాఠశాల విద్య, అక్షరాస్యత కార్యదర్శి, సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ సెప్టెంబర్ 18న శ్రీ సత్యసాయి జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా జగరాజుపల్లిలోని ఏపీ ఆదర్శ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల



విద్యాలయాలను వారు సందర్శించనున్నారు. ఈ నేపథ్యంలో ఆయా పాఠశాలల్లో చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలల్లో జరుగుతున్న వివిధ పనులు, మౌలిక సదుపాయాల కల్పన, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను కలెక్టర్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రత్యేక అధికారుల పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులకు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేసి, పాఠశాలలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ కార్యదర్శి దేవానందరెడ్డి, సమగ్ర శిక్ష అదనపు రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, కడప పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకుడు కే. శ్యాముల్, జిల్లా విద్యాశాఖాధికారి కృష్ణప్ప తదితర అధికారులు పాల్గొన్నారు.

# దేశ సేవలో అసువులు బాసిన బీఎస్ఎఫ్ అధికారి

– విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు గాయాలు.. చికిత్స పొందుతూ మృతి
–ప్రభుత్వ లాంఛనాలతో స్వగ్రామంలో అంత్యక్రియలు.. కన్నీటి వీడ్కోలు





**కొత్తచెరువు, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** దేశ సరిహద్దుల రక్షణలో విధులు నిర్వర్తిస్తూ తన ప్రాణాలను పణంగా పెట్టిన శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండలం లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీఎస్ఎఫ్ అధికారి శెట్టిపి సుబ్బిరెడ్డి (55) మృతి చెందారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు కొండ ప్రాంతంలో జారిపడి తీవ్రంగా గాయపడిన ఆయన రాయపూర్‌లోని సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. దేశ సేవలో ప్రాణాలు కోల్పోయిన సుబ్బిరెడ్డికి స్వగ్రామంలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించి ఘనంగా నివాళు లర్పించారు. బీఎస్ఎఫ్ 58వ బెటాలియన్‌లో ఏఎస్ఐగా రాయపూర్‌లో విధులు నిర్వహిస్తున్న సుబ్బిరెడ్డి ఈ నెల 9న కొండ ప్రాంతంలో విధులు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడిపో యారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆయనను తోటి జవాన్లు హెలికాప్టర్ ద్వారా రాయపూర్ సివిల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు అందించిన చికిత్స పొందుతున్న ఆయన పరిస్థితి విష మించడంతో మంగళవారం రాత్రి మృతి చెందారు. సుబ్బిరెడ్డి మృత దేహాన్ని స్వగ్రామమైన లింగారెడ్డిపల్లికి తీసుకువచ్చారు. ఆయనకు అధికారులు, బీఎస్ఎఫ్ సిబ్బంది, ప్రజలు, బంధువులు, స్నేహితులు ఘన నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. బీఎస్ఎఫ్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించి దేశ సేవలో ప్రాణాలు కోల్పోయిన సుబ్బిరెడ్డికి కన్నీటి వీడ్కోలు పలికారు. సుబ్బిరెడ్డి మృతితో లింగారెడ్డిపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. దేశ రక్షణ కోసం విధులు నిర్వర్తిస్తూ ప్రాణాలు కోల్పోవడం కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులను తీవ్రంగా కలచివేసింది. దేశ సేవలో ఆయన ప్రాణత్యాగం చేయడం గర్వించదగ్గ విషయమని బంధువులు, స్నేహితులు పేర్కొన్నారు. సుబ్బిరెడ్డికి భార్య లీలావతి, కుమారుడు వంశీధర్ రెడ్డి, కుమార్తె రోహిణి ఉన్నారు. కుటుంబ సభ్యుల రోదనలు, గ్రామస్తుల కన్నీటి మధ్య అంత్యక్రియలు పూర్తయ్యాయి. దేశ సేవలో ప్రాణాలు అర్పించిన బీఎస్ఎఫ్ అధికారి సుబ్బిరెడ్డికి గ్రామస్తులు ఘన నివాళులర్పించారు.

# బాధిత మస్తాన్ కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలి

– దళిత కుటుంబాన్ని ఆదుకోవాలని మండలఎమ్మార్పీఎస్ ధర్నా
– మృతుని కుటుంబానికి 25 లక్షలు ప్రభుత్వం ప్రకటించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్



**అమడగూరు సెప్టెంబర్ 17మనం న్యూస్:** మండల పరిధిలోని పూలకుంటపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ తో మృతి,చెందిన బాధిత మస్తాన్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్లో బాధిత కుటుంబ సభ్యులు గ్రామస్తులతో కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు పలక ఆంజనేయులు జిల్లా దళిత సంఘాల అధ్యక్షులు మూలి ఎల్లంరాజు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు కత్తి ఆనంద్, మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గంగులప్ప, లు మాట్లాడుతూ ఆందోళన కారు లు బాధిత కుటుంబానికి న్యాయం చేసే వరకు ఆందోళన విరమించే ప్రసక్తి లేదని బిస్మించి, కూర్చోవడంతో ట్రాఫిక్ పూర్తిగా అంతరాయం ఏర్పడింది చివరికి తాసిల్దార్ మారుతి ప్రకాష్, సీఐ శ్రీనివాసులు, మరోసారి ఆందోళన కారులతో చర్చించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామని వారు హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు శాంతించారు ఈ సందర్భంగా బాధ్యత కుటుంబ సభ్యులు ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ విద్యుత్ షాక్ తో మృతి చెందిన మస్తాన్ కుటుంబ సభ్యులకు 25 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రభుత్వం,చెల్లించాలని అలాగే ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని 10 ఎకరాల,ప్రభుత్వం భూమి,మంజూరు చేయాలని మండల కేంద్రంలో 5 సెంట్లు ఇంటి స్థలం కేటాయించాలని చిన్నారులకు చదువు పూర్తి అయ్యేవరకు ప్రభుత్వమే ఉచితంగా కార్పొరేట్ పాఠశాలలో చదివించేందుకు ప్రభుత్వం చేయూత అందించాలని వారు డిమాండ్ చేశారు ఇందుకు స్పందించిన అధికారులు మస్తాన్ మృతికి గల కారణాలను వెలికి తీస్తామని బాధ్యులను వెంటనే అరెస్ట్ చేస్తామని ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సౌకర్యాలు, బాధిత,కుటుంబానికి అందేలా కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ నాయకులు టైలర్ నరసింహులు, ఉత్తప్ప, సురేష్, దొడ్డప్ప, మండలంలోని, ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# గంగ ఒడికి గణనాథుడు.. ఘనంగా వీడ్కోలు

– గోరంట్ల మండలంలో అట్టహాసంగా గణేష్ నిమజ్జనాలు
– పట్టణంలో 7, గ్రామాల్లో 25 విగ్రహాలకు ఘన వీడ్కోలు

**గోరంట్ల, సెప్టెంబర్ 17, మనం న్యూస్:** విఘ్నాలను తొలగించి విజయాలను ప్రసాదించాలని భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న గణనాథుడు గురువారం గంగ ఒడికి చేరాడు. వినాయక చవితి ఉత్సవాలకు ముగింపు పలుకుతూ గోరంట్ల మండల వ్యాప్తంగా గణేష్ నిమజ్జన కార్యక్రమాలు భక్తి, ఉత్సాహం, కోలాహలం మధ్య అట్టహాసంగా సాగాయి. గోరంట్ల పట్టణంలోని బేతాళ చర్చ్, శివాలయం కాలనీ, రాజీవ్ కాలనీ, చౌడేశ్వరి కాలనీ, షిర్డీ సాయి కాలనీ తదితర ప్రాంతాల్లోని ఏడు విగ్రహాలతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో 25 విగ్రహాలను నిమజ్జనం చేశారు. మొత్తం 32 గణేష్ విగ్రహాలకు భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై గణనాథుడి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. డప్పులు, డ్రమ్స్ వాయిద్యాలు, సంగీతంతో యువత సందడి చేయగా.. మహిళలు, చిన్నారులు, పెద్దలు భక్తిశ్రద్ధలతో ఊరేగింపులో పాల్గొన్నారు. 'గణేష్ మహారాజ్‌కి జై' అంటూ నినాదాలు చేస్తూ యువకులు ఉత్సాహంగా కదిలారు. రంగులు చల్లుకుంటూ, పాటలకు నృత్యాలు చేస్తూ ఉత్సవ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. 'జై జై గణేశా.. జై కొడతా గణేశా' అంటూ యువత చేసిన నృత్యాలతో ప్రధాన వీధులు మార్మోగాయి. డప్పు దరువులకు చిన్నారుల నుంచి పెద్దల వరకు చిందులు వేస్తూ గౌరీపుత్రుడికి ఘన వీడ్కోలు పలికారు. పలుచోట్ల భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గణనాథుడి ప్రసాదమైన లడ్డూల వేలం పాటలు కూడా ఆసక్తికరంగా సాగాయి. మహిళలు, పిల్లలు కోలాటాలతో సందడి చేస్తూ స్వామివారి విగ్రహాలను నిమజ్జన ప్రదేశాలకు తీసుకెళ్లారు. నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా స్థానిక సీఐ బోయ శేఖర్ తన సిబ్బందితో కలిసి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రధాన కూడళ్లు, ఊరేగింపు మార్గాలు, నిమజ్జన ప్రదేశాల వద్ద పోలీసు సిబ్బందిని మోహరించి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్య వేక్షించారు. ఊరేగింపులు ప్రశాంతంగా సాగేలా చర్యలు చేపట్టడంతో నిమజ్జన కార్యక్రమాలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయి. భక్తి భావంతో ప్రారంభమైన వినాయక ఉత్సవాలు చివరి రోజున ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి. నిమజ్జన సమయంలో భక్తులు గణనాథుడిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలగాలని ఆకాంక్షిస్తూ భక్తులు గణనాథుడిని గంగ ఒడికి చేర్చారు.

# తూముకుంటలో పంచాయతీ బోరు పైపులు పగిలి నీరు వృథా...

–3 నెలలుగా పట్టించుకోని అధికారులు – గ్రామస్తుల ఆగ్రహం.



**కుందుర్పి, సెప్టెంబర్ 17, మనం న్యూస్:** మండల పరిధిలోని తూముకుంట గ్రామంలో కంబదూరు గడ్డ కాలనీలో పంచాయతీ బోరు పునాది పైపులు పగిలి నీరంతా యధేచ్ఛగా వృథాగా పోతుంది. తద్వారా దాదాపు 3 నెలలుగా ఈ సమస్య ఉన్నప్పటికీ ఎంపీడీవో, మండల అభివృద్ధి అధికారికి గ్రామస్తులు ఎన్నిసార్లు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. పగిలిన పైపుకు కనీసం మరమ్మతులు చేయకపోవడం ఏమిటని ఆ గ్రామవాసి గంగాధర సూటిగా ప్రశ్నించారు. అసలే వర్షాకాలంలో తాగునీటి కొరతతో అనేక గ్రామాలలోను అల్లాడిపోతున్నాయి. ఇక్కడ మాత్రం పైపులు పగిలి నీరంతా వృథాగా పోతున్నా పట్టించుకునేవారు కరువయ్యారని గ్రామస్తులు మండిపడుతున్నారు. జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తాగునీటి విషయంలో జిల్లా సమీక్ష సమావేశంలో నేటి సమస్య విషయంలో క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టాలని ఆదేశాలు జారీ చేశారు. వేసవిని తలపించే ఎండలతో భూగర్భ జలాలు అడుగంటిపోయాయని, వర్షం జాడలేక పోగా అనేక గ్రామాలులోను నేటి సమస్య నానాటికి తీవ్ర ఇవ్వట్లును ఎదుర్కొం టున్నారు. ఇక్కడ మాత్రం ఉన్న నీటిని దుర్వినియోగం వృథా చేయవద్దని సూచించారు. అయినప్పటికీ క్షేత్ర స్థాయిలో అధికారులు నీటి వృథాను అరికట్టడంలో నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్నారని బహిరంగంగా ఆరోపణలు వస్తున్నాయి. నీటి సమస్య పరిష్కారం కోసం నిధులు కొరత వుందని అధికారులు చెబుతున్నారు. నీటి సమస్య కొరతతో చాలా గ్రామాలలో స్నానాలు ఆచరించకుండా కాల



కృత్యాలతోనే సరిపెట్టుకుంటున్నారని పలువురు ఆయా గ్రామాల ప్రజలు జర్నలిస్ట్ కు సమాచారం తెలిపారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తూముకుంట గ్రామంలో పగిలిన పంచాయతీ పైప్ లైన్ బోరుకు నీరు యధేచ్ఛగా వృథాగా పోతున్న పునాది పైపులైనుకు మరమ్మతులు చేసి నీటి వృథాను అరికట్టాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయంపై స్థానిక మండల అభివృద్ధి అధికారిని మనం సీనియర్ జర్నలిస్ట్ చెరవాణి ద్వారా వివరణ కోరగా ఆయన అందుబాటు లోకి రాలేదు.